www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
07 జూలై 2023
సంపుటి:1 సంచిక:257

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



తెలంగాణ హైకోర్టు

## నూతన సీజేగా జస్టిస్ అలోక్ అరధే!

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరధే నియామకానికి సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ను పదోన్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి గా సిఫారసు చేసిన కొలీజియం..ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ పేరును సిఫార్సు చేసింది. దీంతో తెలంగాణ హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తి

..మిగతా | 2 | లో



# ఎస్సీలకు వెన్నుపోటు పొడిచి సీఎం పీఠం ఎక్కిండు

## కేసీఆర్ నిరంకుశ పాలనను ప్రజలు పాతరేస్తారు

### మీడియాతో టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

### విభేదాలున్నాయని రెచ్చగొట్టే ప్రయత్నం : బండి సంజయ్

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:** కుటుంబ పాలన, అవినీతి నిర్మూలనే బీజేపీ లక్ష్యమని కేంద్రమంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కిషన్‌రెడ్డి.. ఇవాళ సాయంత్రం హస్తిన నుంచి వచ్చిన బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇరువురు... రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అదేవిధంగా ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రం నిధులిస్తున్నా.. రాష్ట్రప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేననే విషయం విషప్రచారంగా కొట్టిపారేసిన కిషన్‌రెడ్డి... ఇప్పటివరకు పొత్తులు, ఒప్పందాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే జరిగాయని వివరించారు. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఒక కుటుంబమే పరిపాలన చేయటం, 9 ఏళ్లు సచివాలయానికి రాకపోవటం తెలంగాణ మోడలా అని ఆయన ప్రశ్నించారు. 'నిరంకుశ పాలనకు పాతర వేయాలని ప్రజలు కంకణం కట్టుకున్నారు. ఎస్సీలకు వెన్నుపోటు పొడిచి కేసీఆర్ సీఎం పీఠం ఎక్కారు' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

> **"విభేదాలున్నాయని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు...**
> కిషన్ రెడ్డి గతంలోనూ అనేక కార్యక్రమాల ద్వారా పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తి నింపారని బండి సంజయ్ పేర్కొన్నారు. కమలం పార్టీలో విభేదాలు ఉన్నాయని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. ఇతర పార్టీలు చేసే కుట్రలను భగ్నం చేయాలని కార్యకర్తలకు సంజయ్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం కిషన్‌రెడ్డి మొదట్నుంచి కష్టపడి పనిచేశారని బండి సంజయ్ పేర్కొన్నారు.



## ఆ దుష్ప్రచారం మానుకోవాలి

- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయనే
- ఎమ్మెల్సీ ఈటల రాజేందర్

**తెలంగాణ బ్యూరో విశాల భారతి:** 30 ఏళ్ల తర్వాత ప్రధాని మోడీ వరంగల్ గడ్డపై అడుగుపెడుతున్నారని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన నోట వచ్చే ప్రసంగం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 8న ప్రధాని మోడీ వరంగల్ పర్యటనలో నేపథ్యంలో సభ ఏర్పాట్లను కార్యకర్తలతో కలిసి ఈటల పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీపై విషం కక్కే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. తెలంగాణ గడ్డపై బీజేపీ విజయపరంపర 2019 ఎంపీ ఎన్నికలతో మొదలైందని గుర్తు చేశారు. అలాగే దుబ్బాక, హుజూరాబాద్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ సత్తాచాటిందని గుర్తు చేశారు. మునుగోడులోనూ నైతికంగా బీజేపీనే గెలిచిందని అభిప్రాయపడ్డారు. చాపకింద నీరులా కమలం పార్టీ తెలంగాణలో విస్తరిస్తోందని ఈటల రాజేందర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనుల వివరాలను ఆయన వెల్లడించారు. ప్రధాని సభకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# పెంచిన కూరగాయల ధరలకు సబ్సీడీ ఇవ్వాలి

## వెంటనే ప్రభుత్వాలు దిగొచ్చి ప్రజలకు న్యాయం చేయాలి

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు డిమాండ్

**హైదరాబాద్-విశాల భారతి:** బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పెంచిన కూరగాయల ధరలకు సబ్సిడీ ఇవ్వాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలకు కూరగాయలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టమాటాలు 180, పచ్చిమిర్చి బీన్స్ 200.. ఇలా ఏ కూరగాయలు కొనాలన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వాలు దిగివచ్చి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ రెండు మొండి ప్రభుత్వాలను తరిమి కొట్టాలని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం గాంధీభవన్లో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్, ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రెసిడెంట్లు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బ్లాక్ ప్రెసిడెంట్లు, మండల ప్రెసిడెంట్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, టౌన్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.






# 'థ్రెడ్స్' ప్రభంజనం

- ట్విట్టర్‌కు పోటీగా మెటా యాప్
- 100 దేశాల్లో అందుబాటులోకి..
- రెండు గంటల్లోనే 20 లక్షల సబ్ స్క్రైబర్లు
- 500 పదాల వరకు టెక్స్ట్ పోస్ట్ చేయొచ్చు
- ట్విట్టర్ ను దెబ్బతిస్తుందని టెక్ వర్గాల అంచనా

2 లో



# మహిళల్ని ముంచిన జగన్

## నాలుగేళ్లు నిద్రపోయిన అమూల్ బేబీ

- ఇప్పుడు సడన్‌గా కొత్త డ్రామా
- కోవూరు బుచ్చిరెడ్డిపాళెం బహిరంగ సభలో లోకేశ్

**విశాలభారతి, ఏపీ:** జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడని నారా లోకేష్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ముఖ్యమంత్రిగా పనిచేసిన బెజవాడ గోపాల్ రెడ్డి గారు జన్మించిన గడ్డ కోవూరు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తరువాత మొదట పార్టీలో చేరిన వ్యక్తి బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బెజవాడ పాపిరెడ్డి. ఎన్టీఆర్ గారు 1983లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినప్పుడు బుచ్చిరెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ గా ఉన్న దొడ్ల అన్నారెడ్డి ఆ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించి ప్రశంసలు అందుకున్నారు. కామాక్షితాయి ఆలయం, ఉదయ కాళేశ్వర స్వామి దేవాలయం

..మిగతా | 2 | లో

## ఎంబీబీఎస్, బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

- జులై 7 నుండి 14 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు
- రిజిస్ట్రేషన్ కు ప్రకటన విడుదల చేసిన కాళోజి ఆరోగ్య విశ్వా విద్యాలయం

**హైదరాబాద్ - విశాలభారతి :** రాష్ట్రంలో వైద్య దంత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాలకు గాను ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం

..మిగతా | 2 | లో



# జగన్‌తో పొంగులేటి భేటీ

రాజకీయాంశాలపైనే చర్చ?.. జగన్‌కు సన్నిహితుడిగా పొంగులేటిపై ముద్ర

## హాట్ టాపిక్‌గా తాజా భేటీ

వివరాలు | 2 | లో



## కేంద్రమంత్రి పరువునష్టం దావా..

### రాజస్థాన్ సీఎంకు సమన్లు

**వెబ్ డెస్క్ విశాల భారతి:** కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దాఖలు చేసిన పరువు నష్టం దావాకు సంబంధించిన కేసులో రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై విచారణ

..మిగతా | 2 | లో



## ఎన్డీఏలోకి టీడీపీ?

- 18న కీలక సమావేశం
- తెలుగుదేశం హాజరయ్యే చాన్స్

వివరాలు | 2 | లో



# ధరణి వెనుక పెద్ద భూమాఫియా

## ఈనెల 15 తర్వాత ధరణి అక్రమాలు బయటపెడతా

- బ్రిటీష్ ఐల్యాండ్ చేతికి పోర్టల్ వివరాలు వెళ్లాయి
- జాబితా భూములను పెద్దల అనుచరులకు రిజిస్ట్రేషన్లు
- కేసీఆర్‌కు లబ్ధి చేసేందుకు మారిన తెలంగాణ బీజేపీ
- కేసీఆర్ అంటే.. కిషన్ చంద్రశేఖర్ రావు
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:** బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఎన్నికల చట్టాల్లో మార్పులను ఉపయోగించుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటరు జాబితా విషయంలో తెలంగాణ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడుతోందని అన్నారు. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. గాంధీ భవన్ లో మాట్లాడిన రేవంత్ .. ధరణి వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం

..మిగతా | 2 | లో

# ధరణి వెనుక పెద్ద భూమాఫియా

మొదటిపేజీ తరువాయి

వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు ఆర్థిక నేరగాళ్లని.. అందులో విదేశీయుల భాగస్వామ్యం ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పోర్టల్‌లో ఉన్న వివరాలన్నీ విదేశీయుల చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. ధరణి పోర్టల్ అనేక చేతులు మారి.. బ్రిటీష్ ఐల్యాండ్ చేతికి వెళ్లిందని రేవంత్‌రెడ్డి అన్నారు. త్వరలో ధరణి దోపిడీలపై అన్ని ఆధారాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని చెప్పారు. కోదండ రెడ్డి, సంపత్‌తో కలిసి భూమి డిక్లరేషన్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. నిషేధిత జాబితాలోని భూములను ప్రభుత్వంలోని కొందరు పెద్దలు అనుచరులకు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసి వెంటనే ప్రొహిబిషన్‌ను లాక్ చేస్తున్నారన్నారు. ధరణి పోర్టల్ మొత్తం కేటీఆర్ మిత్రుడు శ్రీధర్ గాదె చేతిలో ఉందని వెల్లడించారు. జులై 15 తర్వాత ధరణిలో జరిగిన అక్రమాలను బయటపెడతానని రేవంత్ రెడ్డి తెలిపారు.

**కేసీఆర్ అంటే...కిషన్ చంద్రశేఖర్ రావు...**

కేసీఆర్‌కు లబ్ధి చేసేందుకే తెలంగాణలో బీజేపీ నాయకత్వం మారిందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ అంటే... కిషన్ చంద్రశేఖర్ రావు అని ప్రజలు అంటున్నారన్న రేవంత్... బీఆర్ఎస్‌బీజేపీ దోస్తీ బలోపేతం అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ సూచన మేరకే అమిత్ షా మార్పులు చేశారన్నారు. ఈటలకు భద్రత పెంచినా.. అనుమానితుడిపై కేసు పెట్టలేదన్న రేవంత్‌రెడ్డి... ఎవరి వల్ల ప్రమాదం ఉందో రాజేందర్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. తన భద్రతపై కోర్టు ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. భద్రత కల్పించడం వల్ల ఈటల రాజేందర్ అయినా సంతోషంగా ఉంటారన్నారు.

# మహిళల్ని ముంచిన జగన్

మొదటిపేజీ తరువాయి

ఉన్న పుణ్య భూమి కోవూరు. ఎంతో ఘన చరిత్ర ఉన్న కోవూరు నేల పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. యువగళం..మనగళం..ప్రజాబలం. చిత్తూరు జనసంద్రంగా మారింది. అనంతపురం అదిరిపోయింది. కర్నూలు కదం తొక్కింది. కడప కసి పెంచింది. నెల్లూరు నాటు దెబ్బకి వైసిపి దిమ్మతిరిగిపోయింది. జనం లేరన్నారు..ప్రభంజనం చూసి జడుసుకున్నారు. యువగళం దెబ్బకి జగన్ పర్మినెంట్ గా ఇడుపులపాయ ప్యాలస్ కి వెళ్లడం ఖాయం. జగన్ ఒక అమూల్ బేబీ. ఈ మాట ఎందుకు అంటున్నానో తెలుసా? పాడి పరిశ్రమ మీద అమూల్ బేబీ కి అవగాహన తక్కువ. ఫోజులు ఎక్కువ?. అమూల్ బేబీ నాలుగేళ్లుగా పాడి రైతుల్ని ఆదుకోవడానికి నువ్వు చేసిన ఒక్క మంచి కార్యక్రమం చెప్పు. టిడిపి హయాంలో పాడి రైతుల్ని ఆదుకోవడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. పశువులు కొనడానికి రుణాల దగ్గర నుండి మేత, దాణా, మందులు, గోపాలమిత్ర, గోకులం వరకూ పాడి రైతుల్ని ఆదుకుంది టిడిపి. అమూల్ బేబీ కి అవి ఏమి తెలియవు. అమూల్ పేరుతో మరో క్విడ్ ప్రో కో తప్ప. పాడి రైతుల్ని, సహకార డెయిరీలను నాశనం చేసి వేలకోట్ల ఆస్తులు, ప్రజల సొమ్ము గుజరాత్ కంపెనీ కి దోచిపెడుతున్నాడు. నాలుగేళ్లు నిద్రపోయిన అమూల్ బేబీ ఇప్పుడు సడన్ గా కొత్త డ్రామా మొదలు పెట్టాడు. విజయ డెయిరీని చంపేసాడు. లీటర్ కి అదనంగా పాడిరైతులకు రూ.4 ఇస్తానని మాట తప్పాడు అమూల్ బేబీ. చిత్తూరు డెయిరీని తిరిగి ప్రారంభిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఆస్తులు అన్ని అమూల్ కి రాసి ఇచ్చేసాడ ఆరోపించారు.

**అమ్మకే అన్నం పెట్టని వాడు అమ్మ ఒడి వేస్తాడా?**

ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి అన్నాడు. అధికారం వచ్చాకా అమ్మఒడి ని అర్ధ ఒడి చేసాడు. అందులో బాత్ రూమ్ మెయింటెనెన్స్ అంటూ రూ.2 వేలు కోత. బటన్ నొక్కి వారం రోజులు అయ్యింది అర్ధ ఒడి పడిందా? పడలేదు. కరెంట్ లేక ఆ బటన్ పనిచేయడం లేదు. జగన్ స్పెషల్ ఫ్లైట్ లో మళ్లీ ఢిల్లీ వెళ్ళాడు. ఎందుకు వెళ్ళాడో మీరు చెప్పాలి. మొదటి ఆప్షన్. బాబాయ్ మర్డర్ కేసులో సీబీఐ ఏ8 గా ప్రకటించిన అవినాష్ ని కాపాడటానికి. రెండో ఆప్షన్. ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి. మూడో ఆప్షన్. సీబీఐ ఛార్జ్ షీట్ లో భార్య భారతీ రెడ్డి పేరు లేకుండా చెయ్యడానికి. నాలుగో ఆప్షన్. ఆల్ ది ఎబోవ్ . ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు?. పిన్ని తాళి తెంచింది ఎవరు? . చెల్లి పై నిందలు వేసింది ఎవరు? బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర. జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది.' అంటూ లోకేశ్ విమర్శించారు.

# ఎంబీబీఎస్, బీడీఎస్

## కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాలకు

# నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ప్రకటన విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. జాతీయ స్థాయి అర్హత పరీక్ష నీట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు. జులై 7వ తేదీ ఉదయం 8 గంటల నుండి 14 వ తేదీ సాయింత్రం 6 గంటల వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. నిర్ధేశిత ధరఖాస్తు పూర్తి చేయడంతో పాటు అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్ లో సమర్పించిన దరఖాస్తులు, ధ్రువపత్రాలను యూనివర్సిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. మెరిట్ జాబితా విడుదల అనంతరం వెబ్ ఆప్షన్లకు యూనివర్సిటీ మరో ప్రకటన జారీ చేస్తుంది. తదనుగుణంగా అభ్యర్థులు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు నమోదు చేసుకోవాలిసి ఉంటుంది. ప్రవేశాలకు సంబంధించి అర్హత ఇతర సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ www.knruhs.telangana.gov.in లో సందర్శించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

# గవర్నర్లు రాజకీయాలు చేయొద్దు

- వారి హోదాకున్న గౌరవం పోతుంది
- తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై
- ఆ రాష్ట్రంలో గవర్నర్, సీఎం మధ్య పంచాయితీ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** గవర్నర్లు ఉండేది రాజకీయాలు చేయడానికి కాదని.. వారు రాజకీయాలు చేయడం మొదలుపెడితే వారి హోదాకు ఉన్న గౌరవం పోతుందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తమిళనాడులో సీఎం స్టాలిన్ సర్కారుకు, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య రాజకీయ పోరు జరుగుతున్న సంగతి తెలిసిందే. స్టాలిన్ 2021లో తమిళనాడు ముఖ్యమంత్రి కాగా.. ఆయన ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజులకే ఆ రాష్ట్ర గవర్నర్‌గా ఆర్ఎన్ రవిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఆయన గవర్నర్ గా వచ్చినప్పటి నుంచి బీజేపీకి మద్దతుగా, తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని డీఎంకే నేతలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం చేసిన చాలా బిల్లులను ఆమోదించకుండా ఆర్ఎన్ రవి పెండింగ్‌లో పెట్టుకున్నారు.

అయితే ఇటీవల తమిళనాడు క్యాబినెట్ మంత్రి సెంథిల్ బాలాజీ అవినీతి ఆరోపణలపై అరెస్టు కాగా.. ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేశారు గవర్నర్ ఆర్ఎన్ రవి. దీనిపై డీఎంకే ప్రభుత్వం సీరియస్ అయ్యింది. చట్టపరంగా దీనిని ఎదుర్కొనేందుకు సీఎం స్టాలిన్ సిద్ధం కావడంతో గవర్నర్ ఆర్ఎన్ రవి తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు.

ఈ వివాదం ఇలా నడుస్తుండగా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రభుత్వంపై గవర్నర్ చేస్తున్న విమర్శలు రాజకీయంగా బీజేపీకి మేలు చేసేవే అయినప్పటికీ.. అలాంటి ప్రకటనలకు గవర్నర్ దూరంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడటానికి గవర్నర్ రాజకీయ నేత కాదని అన్నారు. అలా మాట్లాడితే తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుందన్నారు. గవర్నర్ ఉన్నది రాజకీయాలు చేయడానికి కాదని, ఆయన తన పని తాను చూసుకోవడమే మేలని అభిప్రాయపడ్డారు. మరి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆ రాష్ట్ర సమస్యల గురించి ప్రశ్నిస్తుంటారు కదా? అని మీడియా అడిగిన ప్రశ్నకు అన్నామలై సమాధానం ఇస్తూ.. గవర్నర్ మీడియా ముందుకు వచ్చి మాట్లాడితే ప్రభుత్వ అక్రమాలు బయటపడతాయని, కానీ గవర్నర్ అలా చేయకూడదనే తాను బలంగా కోరుకుంటున్నట్లు అన్నామలై చెప్పారు.

# జగన్‌తో పొంగులేటి భేటీ

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాడేపల్లిలో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆయన ఏ అంశంపై కలిశారన్నదానిపై స్పష్టత లేదు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎం జగన్‌కు సన్నిహితునిగా పేరు ఉంది. ఆయన రాజకీయ రంగ ప్రవేశం వైఎస్ఆర్‌సీపీ ద్వారానే జరిగింది. ఆ పార్టీ తరపున మొదట ఖమ్మం ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే అక్కడ ప్రాధాన్యం దక్కక పోవడంతో ఇటీవల రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనూహ్యంగా ఇప్పుడు జగన్ ను కలిసేందుకు తాడేపల్లికి రావడం రాజకీయవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.



**షర్మిల పార్టీ అంశంపైనా చర్చించి ఉంటారా ?**

**తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల షర్మిల చేరుతారన్న ప్రచారం ఎక్కువగా ఉంది. ఆమె తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏపీలో రాజకీయాలు చేస్తేనే కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసుకోవాలని తెలంగాణ నేతలు పార్టీ హైకమాండ్ పై ఒత్తిడి చేస్తున్నారు. ఈ క్రమంలో షర్మిల పార్టీ విషయంపైనా పొంగులేటి జగన్‌తో చర్చించి ఉంటారని భావిస్తున్నారు.**

**పొంగులేటి కంపెనీలకు ఏపీలో పలు కాంట్రాక్టులు**

పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీతో పాటు ఆయన కుటుంబానికి చెందిన పలు కంపెనీలు ఏపీలో కాంట్రాక్టులు పొందాయి. కడపలో వరదల ధాటికి కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణ కాంట్రాక్ట్ కూడా పొంగులేటి కంపెనకే దక్కింది. రూ.660 కోట్లతో టెండర్ ఖరారైంది. గత నెలలోనే అధికారులు రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రాజెక్టు అంచనా వ్యయం కంటే... ఎక్కువ ధరకు టెండర్‌ను ఖరారు చేశారు. త్వరగానే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మైనింగ్ శాఖ... సీవరేజీ వసూలును ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించింది. రెండు, మూడు జిల్లాల్లో సీవరేజీ వసూలు చేసే కాంట్రాక్టులు కూడా పొంగులేటి కుటుంబానికి చెందిన కంపెనీలకే దక్కాయి.

**సీఎం జగన్‌తో సన్నిహిత సంబంధాలు**

ఏపీలో త్వరలోనే వ్యవసాయ మోటార్లు, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించనున్నారు. ఇందుకు కోసం దక్షిణ, మధ్య డిస్కమ్‌లలో టెండర్లను ఖరారుచేశారు. రూ.4,592 కోట్ల విలువైన టెండర్లను రాఘవ కన్‌స్ట్రక్షన్స్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీలకు అప్పగించినట్లుగా తెలుస్తోంది. ఇందులో ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు సంబంధించిన రూ.2056.95 కోట్ల విలువైన పనులను రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు దక్కినట్లుగా తెలుస్తోంది. ఉత్తరాంధ్రలోనూ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కొన్ని ప్రాజెక్టుల కాంట్రాక్టులు పొందింది. ఈ క్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డితో పొంగులేటికి దగ్గర సంబంధాలు ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఎన్డీఏలోకి టీడీపీ?

**విశాలభారతి, హైదరాబాద్:** ఎన్డీయే లో తెలుగుదేశం చేరనుందా అంటే జవాబు అవును అనే వస్తోంది ఆ మధ్యన అమిత్ షాతో సుదీర్ఘంగా చంద్రబాబు భేటీ అయి కీలక అంశాల ను చర్చించారు. ఆ తరువాత నుంచి ఎన్డీయే లోకి టీడీపీ చేరవచ్చు అన్న చర్చ అయితే నడచింది. దానికి ఇపుడు ముహూర్తం ముంచుకుని వస్తోంది అని అంటున్నారు. ఈ నెల 18న ఢిల్లీ లోని అశోకా హోటల్‌లో ఎన్డీఏ కీలకమైన సమావేశం జరగనుంది అని అంటున్నారు.ఆ సమావేశానికి ఎన్డీయే లో ఉన్న పార్టీల తో పాటు గతం లో ఉండి బయట కు వెళ్ళిన పార్టీలు అలాగే ఎన్డీయే లో చేరాల ని ఆసక్తి ఉన్న పార్టీల కు కూడా ఆహ్వానం ఉందని అంటున్నారు. ఎన్డీయే లో గతం లో ఉండి బయట కు వెళ్లిన మూడు పార్టీలు ఉన్నాయి. అందులో ఏపీ నుంచి తెలుగుదేశం ముఖ్యమైనది. అలాగే పంజాబ్ లో శిరోమణి అకాలీదళ్ ఉంది. ఇక మరో పార్టీ బీహార్ నుంచి లోక్ జన శక్తి ఉంది. ఈ మూడు పార్టీల కు ఎన్డీయే పెద్దల నుంచి ఇప్పటికే ఆహ్వానాలు వచ్చాయని అంటున్నారు .ఈ మూడు పార్టీలు కూడా ఈ నెల 18న జరిగే ఎన్డీయే సమావేశానికి హాజరు కావాల ని నిర్ణయం తీసుకున్నాయని అంటున్నారు. అదే విధంగా మరి కొన్ని కొత్త పార్టీల ను తమ వైపున కు తిప్పుకునే పని లో ఎన్డీయే ఉంది. వచ్చే ఏడాది జరిగే లోక్ సభ ఎన్నికల కు సన్నద్ధం కావడం కోసం ఎన్డీయే ఈ కీలక భేటీని నిర్వహిస్తోంది. మరో వైపు విపక్ష పార్టీలు అన్నీ కూడా ఇటీవల మీటింగ్ పెట్టి మరీ తన ఐక్యత ను చాటాయి. విపక్ష కూటమి ని కూడా సిద్ధం చేస్తున్నారు. దాంతో కౌంటర్ గా ఎన్డీయే బలోపేతం చేసేందుకు ఎన్డీయే చూస్తోంది అని అంటున్నారు. ఇక ఎన్డీయే భేటీకి టీడీపీ హాజరు అయితే మాత్రం ఏపీ లో రాజకీయ సమీకరణలు మొత్తం మారిపోయే అవకాశాలు ఉన్నాయి. ఏపీ లో వైసీపీ తో బీజేపీ ఉందని ఇప్పటిదాకా అంతా అనుకుంటున్నారు. ప్రచారం కూడా ఆ దిశగా సాగింది. అయితే ఎన్నికలు ఓట్లూ సీట్లు తమ రాజకీయ లాభం కోసం చూస్తున్న బీజేపీ ఎన్డీయే లోకి ఏపీ నుంచి కూడా పార్టీల ను ఆహ్వానిస్తోంది. ఇప్పటికే జనసేన బీజేపీ తో పొత్తులో ఉంది. వైసీపీ ఎటూ చేరేందుకు సుముఖంగా లేదు అని అంటున్నారు. దాంతో టీడీపీనే చేర్చుకోవాల ని బీజేపీ చూస్తోంది అని అంటున్నారు. అయితే బీజేపీ పెద్దల వైఖరి మీద కొంత అనుమానంగా ఉన్న టీడీపీ అన్నీ క్లియర్ చేసుకున్న మీదటనే ఎన్డీయే లో చేరుతుందని అంటున్నారు. పైగా ఎన్డీయే లో టీడీపీ చేరే విషయం లో కొన్ని కండిషన్లు కూడా పెడుతుంది అని అంటున్నారు. ఏపీ లో అవినీతి వైసీపీ ప్రభుత్వం మీద విచారణ జరిపించాల ని అదే విధంగా వైసీపీ పెద్దల మీద ఉన్న కేసుల విషయం లో విచారణ ను వేగవంతం చేయాలని కేంద్రం నుంచి అప్పుల వెసులుబాటు లేకుండా కట్టడి చేయాలని ఏపీ లో వైసీపీని పూర్తి ప్రత్యర్ధి గాఎన టార్గెట్ చేయాలన్న దాని మీదనే టీడీపీ బీజేపీ నుంచి క్లారిటీ కోరుతుంది అంటున్నారు. మరి కేంద్ర బీజేపీ పెద్దల కు వైసీపీ తో రాజకీయ అవసరాలు కొన్ని ఉన్నాయని అంటున్నారు. ఆ విధంగా కమలనాధులు డబుల్ గేమ్ ఆడితే మాత్రం టీడీపీ కూడా సంచలన నిర్ణయం దిశగానే అడుగులు వేస్తుంది అని అంటున్నారు. అయితే 2014 సెంటిమెంట్ ని 2024లో కొనసాగించాలన్న ఒకే ఒక్క కారణం తో టీడీపీ ఎన్డీయే లో చేరవచ్చు అని అంటున్నారు. ఏపీ లో వైసీపీ మీద రాకీయంగా అప్పర్ హ్యాండ్ సాధించేందుకు ఇదే సరైన మార్గమని కూడా టీడీపీ భావిస్తోంది అని అంటున్నారు.

# కేంద్రమంత్రి పరువునష్టం దావా..

మొదటిపేజీ తరువాయి

జరిపిన ఢిల్లీ కోర్టు.. ఆగస్టు 7వ తేదీన గహ్లోత్ న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రాజస్థాన్‌లో నాలుగేళ్ల కిందట భారీ కుంభకోణం వెలుగుచూసింది. సంజీవని క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ.. ఫోర్జరీ చేసిన అకౌంట్ షీట్లు, పేమెంట్ రికార్డులు, వార్షిక లావాదేవీలను చూపించి దాదాపు లక్షన్నర మంది ఇన్వెస్టర్లను మోసగించింది. రూ.900కోట్ల మేర కుంభకోణానికి పాల్పడింది. దీనిపై రాజస్థాన్ పోలీసులు 2019లో కేసు నమోదు చేసి ఆ సొసైటీ వ్యవస్థాపకుడు విక్రమ్ సింగ్‌ను అరెస్టు చేశారు. అప్పట్లో రాజకీయాల్లో దుమారం రేపింది.

# వేగంగా మారుతున్న తెలంగాణ రాజకీయాలు..

- కీలకం కానున్న తెలుగుదేశం...
- పార్టీకి పూర్వ వైభవం లక్ష్యంగా 119 స్థానాల్లో పోటీ చేస్తాం...
- తెలంగాణ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్..



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ బలోపేతం అవుతోందని.. ఇతర పార్టీల నుంచి చేరికలే ఇందుకు నిదర్శనమని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి టిడిపిలోకి వలసలు మరింత ఊపందుకుంటాయని చెప్పారు. గురువారం ఎన్టీఆర్ భవన్లో పెద్దపల్లి జిల్లా వైఎస్సార్టీపీ యువజన అధ్యక్షుడు పలకల చంద్రారెడ్డి, వొదేల మండల యూత్ ప్రెసిడెంట్ కొలిపాక రాజు ముదిరాజ్ లకు కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు మంచి జరగాలని టిడిపిలో చేరిన వైఎస్సార్టీపి నాయకులను కాసాని జ్ఞానేశ్వర్ అభినందించారు. తెలంగాణలో టీడీపీ రోజుకు రోజు బలపడుతుందని.. రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. గెలుపు దిశగా నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. వేగంగా మారుతున్న తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కీలకపాత్ర పోషించడం ఖాయమన్నారు. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల విధానాలపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని విమర్శించారు. ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు నాయుడు సారధ్యంలో సమర్థ నాయకత్వం, సుపరిపాలన కోసం ప్రజలు మరలా తెలుగుదేశం పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికలకు నాలుగు నెలలే సమయం ఉన్నందున గతంలో టీడీపీ హయాంలో ప్రజలకు ఎలాంటి మంచి చేశామో, గెలిపిస్తే ఏం చేయబోతున్నామో క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి వారి ఆశీర్వాదం పొందాలని పార్టీ నాయకులకు సూచించారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరికలను ఆహ్వానించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య, అజ్మీరా రాజు నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్, ఐ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు హరి కృష్ణ, ఎస్సి సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్, చేవెళ్ల పార్లమెంటు అధ్యక్షుడు సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు వెంకట్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అంటే బరాబర్ బీజేపీకి బీ టిం.

**-వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి.**

హైదరాబాద్,విశాల భారతి: కెసిఆర్ బిజెపి ఒకటి కాదని చిన్నదొర నొక్కి నొక్కి చెప్తుంటే చిన్న పిల్లవాడు కూడా నమ్మడం లేదని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు.తెలంగాణలో లేని బిజెపిని పైకి లేపి ఇన్నాళ్లు విమర్శలు గుప్పించిన కేసీఆర్ కూతురు కేసులతో కథ అడ్డం తిరిగేసరికి బిజెపితో జతకట్టాడని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా విభజన హామీలపై మోడీని నిలదీయలేని బిఆర్ఎస్ బిజెపికి బీ టీం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటేనే బిజెపికి రహస్య సమితి అని బరాబర్ బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ బి టీం అని అన్నారు.

## తెలంగాణ హైకోర్టు

# నూతన సీజేగా జస్టిస్ అలోక్ అరధే!

మొదటిపేజీ తరువాయి

రాబోతున్నారు. రాయ్‌పూర్‌లో 1964 ఏప్రిల్ 13న జన్మించిన జస్టిస్ అలోక్... 1988 జులై 12న న్యాయవాదిగా ప్రస్థానం ప్రారంభించారు. మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా 2009 డిసెంబర్ 29న నియమితులయ్యారు. జమ్ముకశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా 2016 సెప్టెంబరు 16న బదిలీ అయిన జస్టిస్ అలోక్ అరధే... ఆ రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీకి, లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఛైర్మన్‌గా చేశారు. జస్టిస్ అలోక్ అరధే 2018లో మూడు నెలల పాటు జమ్ముకశ్మీర్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగానూ వ్యవహరించారు. కర్ణాటక హైకోర్టు జడ్జిగా 2018 నవంబరు 17 నుంచి కొనసాగుతున్న జస్టిస్ అలోక్... కొంతకాలం కర్ణాటక తాత్కాలిక సీజేగా చేశారు.

# 'థ్రెడ్స్' ప్రభంజనం

**విశాలభారతి తెలంగాణబ్యూరో:**

మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ అధినేత ఎలన్‌మస్క్‌కు ఫేస్‌బుక్ మాతృ సంస్థ 'మెటా' గట్టి షాక్ ఇచ్చింది. ట్విట్టర్‌కు పోటీగా మెటా 'థ్రెడ్స్' యాప్ తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వర్షన్లలో గురువారం 100 దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. మార్కెట్లోకి ఆవిష్కరించిన రెండు గంటల్లోనే 20 లక్షల మందికి పైగా యూజర్లు సబ్‌స్క్రైబర్లు అయ్యారు. తొలి నాలుగు గంటల్లో 50 లక్షలకు పెరిగిందని మెటా సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ తెలిపారు. టెక్ట్స్ ఆధారిత యాప్ 'థ్రెడ్స్' ..మెటా అనుబంధ 'ఇన్‌స్టాగ్రామ్' తెచ్చింది. 'థ్రెడ్స్ ఒక న్యూ యాప్. దీన్ని ఇన్‌స్టాగ్రామ్ టీం రూపొందించింది. ప్రజల చర్చల్లో భాగస్వామ్యానికి, టెక్ట్స్ అప్‌డేట్ షేర్ చేయడానికి ఈ యాప్ ఉపకరిస్తుంది' అని బుధవారం మెటా తన బ్లాగ్ పోస్ట్‌లో రాసింది. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాతోనే 'థ్రెడ్స్' యాప్ ఖాతాలో లాగిన్ కావచ్చు. లింక్స్, ఫొటోలతోపాటు 500 క్యారక్టర్ల వరకు టెక్ట్స్ మెసేజ్, 5 నిమిషాల నిడివి గల వీడియోలు అప్‌లోడ్ చేయొచ్చు. 'మీ మనస్సుల్లో ఉన్న ఆలోచనలపై చర్చించడానికి, టెక్ట్స్ ద్వారా సమాచారం, ఐడియాలు షేర్ చేసుకోవాలన్న విజన్‌కి అనుగుణంగా ఇన్‌స్టాగ్రామ్ కొత్త యాప్ పని చేస్తుంది. ప్రపంచానికి స్నేహపూర్వక సమాజం కావాలి. థ్రెడ్స్‌లో భాగస్వాములైన మీ అందరికీ ధన్యవాదాలు' అని మెటా ఫౌండర్, సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. వంద కోట్ల మంది యూజర్లతో ఒక పబ్లిక్ కన్వర్వేషన్ యాప్ ఉండాలన్నారు. ట్విట్టర్‌కు ఆ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోలేదని జుకర్‌బర్గ్ తెలిపారు. తాము ఈ ఘనత సాధిస్తామని విశ్వసిస్తున్నామని అన్నారు. ట్విట్టర్‌ను థ్రెడ్స్ మించి పోవడానికి కొంత టైం పట్టొచ్చునని వ్యాఖ్యానించారు.ఇన్‌స్టాగ్రామ్ మాదిరిగానే.. ఇన్‌స్టా, థ్రెడ్స్ యూజర్లు కూడా స్నేహితులతో ఫాలో అవుతూ కనెక్ట్ కావచ్చు. వారి ఆలోచనలు, ప్రయోజనాల గురించి షేర్ చేసుకోవచ్చు. 16 ఏండ్లలోపు (భారత్ వంటి దేశాల్లో 18 ఏండ్ల లోపు యువకులు) పిల్లలకు థ్రెడ్స్‌లో ఖాతా తెరవడానికి అనుమతి లేదు. థ్రెడ్స్‌లో యూజర్లు తాము ప్రస్తావించిన అంశాలపై కంట్రోల్ కలిగి ఉండొచ్చు. థ్రెడ్స్ పరిధిలోనే సమాధానం ఇవ్వవచ్చు. థ్రెడ్స్ యూజర్లు తమకు నచ్చని వారిని అన్‌ఫాలో చేయొచ్చు. బ్లాక్ చేయవచ్చు. ఆంక్షలు పెట్టొచ్చు. మూడు డాట్‌ల మెనూ టైప్ చేస్తే చాలు ఇతరుల ఖాతాలు ఆటోమేటిక్‌గా బ్లాక్ అవుతాయి. ఇదిలా ఉంటే యూరప్ దేశాల్లో రెగ్యులేటరీ నిబంధనల వల్ల ఆయా దేశాల్లో థ్రెడ్స్ యాప్ ప్రారంభించడం లేదని తెలుస్తోంది.

# తెలంగాణలో 38 కేజీబీవీలు ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్

**హైదరాబాద్ విశాలభారతి:** రాష్ట్రంలోని 38 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేశారు. వీటిలో 202324 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, 202425 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి. కొత్తగా అప్ గ్రేడ్ చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో రెండేసి గ్రూపులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో 475 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉండగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 245 విద్యాలయాలను ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న 475 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో మొత్తం 1,33,879 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.7.60 కోట్ల భారం పడుతుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధనుంజయ నాయుడు.**



**నడిగూడెం విశాలభారతి :** ఈ నెల 25వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం నడిగూడెంలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ
కుల గణనతోనే బీసీ లకు న్యాయం జరుగుతుందని, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా అనేక రూపాలుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి నిర్లక్ష్యం వహిస్తుందని కుల గణన అనేది ఒక ప్రజాస్వామిక అవసరమని 2018 సంవత్సరంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కరోనా కారణంతో వాయిదా వేశారని అయితే అమెరికా చైనా బ్రిటన్ బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాల్లో జన గణన పూర్తి చేశారని జన గణనలో కుల గణన చేపడితే జనాభా నిష్పత్తి ప్రకారం సంక్షేమ వాటా దక్కాలని వెనుకబడిన వర్గాలు కోరుతున్నాయని, అయితే రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కుల గణనను కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు క్రిమిలేయర్ ఎత్తివేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేయాలని, త్వరలో తెలంగాణలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మూడు అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించాలని, ఈసారి శాసనసభలో కనీసం 50 మంది బీసీ ఎమ్మెల్యేలు అడుగు పెట్టేలా ప్రధాన పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలని, దేశవ్యాప్తంగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ కు రెండు లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, ఇటీవల కుల వృత్తుల పేరుతో లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, అయితే రాష్ట్రంలో ప్రధాన కులాలైన మున్నూరు కాపులకు ముదిరాజులకు యాదవులకు గౌడ సామాజిక వర్గాలకు మొండి చెయ్యి చూపడం సమంజసం కాదని ప్రతి బీసీ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరవుతున్నారని, అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ మోడేపల్లి కృష్ణమాచారి హాజరవుతున్నారని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకట రమణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నిగిడాల వీరయ్య, యలగొండ నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**పాలకుర్తి విశాలభారతి:** పాలకుర్తి మండలం సిరిసన్న గూడెం గ్రామానికి చెందిన కాలకోటి సంపత్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు,బిల్డింగ్ పై నుండి పడి మరణించగా మృతుడి భార్య రజితకి. కాంగ్రెస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అందించారు అనంతరం హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని, రానున్న రోజుల్లో నాన్ లోకల్ దయాకర్ రావును ఇంటికి పంపించడం ఖాయం అని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండ ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు చక్రాల రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్,యూత్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారిని కాపాడిన రాచకొండ పోలీసులు





- **కాపాడిన చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించడం చాలా సంతోషంగా ఉంది.**
- **పిల్లలు, మహిళల భద్రతకి పెద్ద పీట: సిపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్**

**హైదరాబాద్ విశాల భారతి:** నిన్న రాత్రి ఘట్కేసర్ లోకిడ్నాప్‌కిగురైననాలుగేళ్లచిన్నారికృష్ణవేణిని రాచకొండ పోలీసులు క్షేమంగా పాప తల్లిదండ్రులకు అప్పగించారు. పాపను రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ స్వయంగా ఎత్తుకునివచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.
బాధిత చిన్నారి ఇంటి దగ్గరలో నివసించే వ్యక్తి సురేష్, నిన్న రాత్రి ఎనిమిది గంటల సమయంలో చాక్లెట్ కోసం బయటికి వచ్చిన పాపను అపహరించడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న ఘట్కేసర్ పోలీసులు తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు మొదలు పెట్టారు. చిన్నారిని ఎత్తుకెళ్లిన నిందితుడిని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారిని రక్షించి క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పాప కిడ్నాప్ కు గురైన ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులను అప్రమత్తం చేయడం జరిగిందని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. పరిసరాల్లోని అన్ని సిసిటివి కెమెరాలను పరిశీలించి పాపను అపహరించిన సురేష్ కదలికలను గమనించామన్నారు. బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్న క్రమంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో సురేశ్ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో అదుపులోకి తీసుకున్నామని, పాపతో పాటు నిందితుడిని స్టేషన్ కు తరలించిన అనంతరం చిన్నారి తల్లిదండ్రులకు సమాచారం అందించి సురక్షితంగా వారికి అప్పగించామని తెలిపారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు. ఘట్కేసర్ గ్రామంలో ఉన్న యువకులంతా కూడా చిన్నారిని కాపాడేందుకు వెతకడం లో పాల్గొన్నారని, వాళ్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పట్టుకుంటామని, నేరాలను అదుపుచేసే సంకల్పంతో పని చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఆడపిల్లలకు, మహిళల భద్రతకి పెద్ద పీట వేస్తున్నామని, మహిళ భద్రతకు సంబంధించి ఏ కేసు ఉన్న సీరియస్ గా తీసుకుంటున్నామని తెలిపారు.
గంటల వ్యవధిలోనే తమ బిడ్డను తమ వద్దకు చేర్చినందుకు బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. పాపను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన రాచకొండ పోలీస్ కమిషనర "జిందాబాద్ అంటూ స్థానికుల నినాదాలు చేయడం గమనార్హం. చిన్నారిని రక్షించిన ఘట్కేసర్ పోలీసులను కమిషనర్ అభినందించారు.

# రాజకీయ ఒత్తిళ్లకు తమ కుటుంబాలపై కక్ష సాధింపు



- **కోర్టు ఆర్డర్ ఉన్న పోలీసుల అత్యుత్సాహం.**





**బోడుప్పల్ విశాలభారతి:** రాజకీయ వత్తిడిలకు తలొగ్గే తమ కుటుంబంపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం నాడు బోడుప్పల్ లో మీడియాతో మాట్లాడుతూ బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 85 లో గల మా స్వంత భూమి విషయంలో ఇప్పటికే కోర్టు స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చిందని దానిని కాదని గత మూడు రోజుల నుండి మా భూమిపై మేడిపల్లి పోలీసులు,కొంత మంది ప్రయివేటు వ్యక్తులు దౌర్జన్యం చేస్తూ భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను కూల్చివేసి,గేటును ధ్వంసం చేశారని అన్నారు.తమ భూమిలో తాము చదును చేసుకోవడం కోసం జేసీబీతో పని చేయిస్తుంటే పోలీసులు జోక్యం చేసుకోని జేసీబీలను స్వాధీనం చేసుకుని తన వద్ద పనిచేసే వ్యక్తులను బలవంతంగా లాక్కెల్లి పోలీసు స్టేషన్ లో నిర్బంధించారని అన్నారు. అంతేకాకుండా తన వద్ద పనిచేసే వాచ్ మెన్ ఎల్లయ్య అనే వృద్ధుడిపై ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యానికి దిగి పిడిగుద్దులతో దాడికి పాల్పడ్డారని తీవ్రమైన గాయాలతో ఆస్పత్రిలో జాయిన్ చేశామని అన్నారు.

**కోర్టు ఉత్తర్వులంటే లెక్క లేని తనం.....**

తమ భూమిలో తమ పనుల అవసరాల నిమిత్తం కంటేనర్ వేయగా దానికి పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ దానిని తీసివేయాలంటూ తమపై పదే పదే వత్తిడి చేశారని అన్నారు. పోలీసులు తమ భూమిలోకి రాకూడదని ఉన్న అదేశాలను చూపించిన కనీసం పరిగణలోకి తీసుకోకుండానే మేడిపల్లి ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి చించివేశాడని అవేధన వ్యక్తం చేశారు.అన్ని సక్రమంగా ఉంటే అర్ధరాత్రి పూటా దొంగల్లాగా వచ్చి కంటెనర్ ను తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

# దశాబ్దాల కల నెరవేరడంతో అంతటా సంబురం

- **845 మంది రైతులకు గాను 1609 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలు పంపిణీ**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**మణుగూరు విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, మండలంలోని 8 గ్రామపంచాయతీలకు చెందిన 845 మంది రైతులకు గాను ,1609 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోడు సాగు చేసుకుంటున్న గిరిజనుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సీఎం కేసీఆర్ ది ధ్యేయమని ఆయన అన్నారు, అందుకోసమే ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించి అట్టి భూములపై శాశ్వత హక్కులు కల్పించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు అందించి సాగుకు సహకరించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కెసిఆర్ పోడు రైతుల కష్టాలను చూసి మామూలు రైతులు మాదిరిగానే వారికి పోడుపట్టాలు అందించి రైతుబంధు అవకాశం కల్పించడం గొప్ప విషయం అని అన్నారు. పోడు భూములలో వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, పోడు భూములకు పట్టాలు ఇస్తున్నామని అన్నారు. ఈ పట్టా పాస్ బుక్కులు అందుకున్న రైతులకు రైతుబంధు రైతు బీమా గిరికాసి పథకం తదితర పథకాలు అన్ని వర్తిస్తాయని అన్నారు.



## మాస శ్రీనివాస్ ను పరామర్శించిన కొప్పుల భాష

**చిట్యాల విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొంది చిట్యాలలో వారి నివాసము లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా హైదరాబాధ్ నుండి నకిరేకల్ వెళ్తున్న భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష శ్రీనివాసుని పరామర్శించారు. వారి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఏలూరు శ్యామ్ , బిజెపి సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, కో కన్వేర్ మాదూరి ప్రభాకర్, బిజెపి జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.




## గంజాయి రవాణా చేస్తున్న కారు బోల్తా

- **ముగ్గురు నిందితుల పరారీ ఒకరి పట్టివేత**
- **హైదరాబాద్ కి గుట్టుగా గంజాయి రవాణా.?**
- **ఎక్కడినుండి రవాణా చేస్తున్నారు.?**




**చిట్యాలవిశాలభారతి:** గంజాయి దందాపై జిల్లా పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్న ఏదో ఒక రకంగా గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. జాతీయ రహదారి 65 పై హైదరాబాదుకు కారులో నలుగురు వ్యక్తులు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న కారు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో బోల్తాపడింది. కారులో ఉన్న నలుగురిలో ముగ్గురు పరారవ్వగా మరొక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. పట్టుబడ్డ వ్యక్తి పేరు గుంటి సాయి వరుణ్ వృత్తి క్యాబ్ డ్రైవర్ నివాసం హైదరాబాద్ గా తెలుస్తుంది. ఈ సంఘటన నిద్రమత్తు కారణంగా జరిగిందా ఎలా జరిగింది గంజాయి ఎక్కడ నుండి రవాణా చేస్తున్నారు పరారీలో ఉన్న నిందితుల వివరాల గూర్చి కేసు నమోదు చేసుకొని పూర్తి విచారణ చేస్తున్నట్లు ఎస్ ఐ రవికుమార్ తెలిపారు.




## అవినీతి మున్సిపల్ కమిషనర్ ను వెంటనే తొలగించండి

- **ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం.**

**ఇబ్రహీంపట్నం విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణాలు లేకుండానే నిధులు విడుదలచేసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ ను విధుల్లోనుండి వెంటనే తొలగించాలంటు మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం చేసింది. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ కప్పరి స్రవంతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి తీర్మాణాలు లేకుండా మున్సిపల్ నిధులను యధేచ్ఛగా దుర్వినియోగ పరుస్తూ, గ్రామ కంఠం భూముల్లో సైతం కమిషనర్ సిబ్బంది, అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తూ, అవినితికి పాల్పడుతున్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ యూసఫ్ ను తొలగించాలంటూ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. అనంతరం కౌన్సిల్ సభ్యులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు బాస్కర్, సత్యనారాయణ, సుజాత, జ్యోతి, మమత, విశాల, జగన్నాధం, పద్మ తధితరులు పాల్గొన్నారు.



## వర్షా ధారపంటలపై రైతులకు అవగాహన

**దేవరుప్పుల విశాలభారతి:** మండలం లోని ధారవత్ తండా గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ వివిధ రకాల వర్షాధారంగా పండే పంటలను సందర్శించి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా జిల్లాలో నెలకొన్న వర్షభావ పరిస్థితి వలన ఇంకా పత్తి పంట వెయ్యని రైతులు ఈ సందర్భంలో పత్తి విత్తనాలు నాటుకోవచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు పరశురాం మాట్లాడుతూ వర్షాధారంగా పంటలను పండించే రైతులు మేలైన రకాన్ని ఎంపిక చేసుకొని అధిక దిగుబడి పొందవచ్చని తెలియజేశారు. ఈ క్షేత్ర పరిశీలనలో దేవరుప్పుల మండల వ్యవసాయ అధికారి రాజు , వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ మరియు గోరిపల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.




# పాఠశాల విద్యార్థులకు షూ లు పంపిణీ చేసిన ఏల. సోమసుందర్

**దేవరుప్పుల విశాలభారతి:**మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 75 జతల షూలు పంపిణీ చేసిన దేవరుప్పుల గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ఏల సోమసుందర్మంజులత దంపతులు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులకు షూలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్న ఏల సోమ సుందర్మంజులత దంపతులను పాఠశాల ప్రధానోపాద్యులు అంబటి అంజయ్య శాలువాతో సన్మానించి,కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తుందని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై శ్రీకాంత్,సర్పంచ్ ఈదునూరి రమాదేవి,బిఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య,వైద్యాధికారి ఏల అనిల్ కుమార్, నీరటి కొమురయ్య,పల్సం నర్సింహ, కొంగ వేణు,పాఠశాల ఉపాధ్యాయులు ఉమారాణి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**దేవరుప్పుల విశాలభారతి:** మండల కేంద్రంలోని వాసవి టెండర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి తనిఖీ చేశారు. రానున్న వర్షాకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు, యూరియా ఉన్నాయా లేవా అని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను, ఫర్టిలైజర్స్, వ్యాపారులను ,వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షాపులోని ఎరువుల స్టాకు వివరాలను రిజిస్టర్లు తనిఖీ చేశారు.రికార్డులో ఉన్న ప్రకారం గోడౌన్ లలో ఉన్నాయా లేవా అని స్వయంగా తనిఖీ చేశారు.వ్యాపారులు పి.ఓ.ఎస్ మిషన్, ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు అందరూ ప్రతి రోజు వారి వారి పరిధిలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి సరిపడా ఎరువులు ఉన్నాయా అని చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీజన్ కు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.అనంతరం శ్రీ అనంతరామ బాయిల్డ్ రైస్ మిల్లును తనిఖీ చేసి ఖరీఫ్ 202223 మరియు రబీ 202223 కి సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలు పరిశీలించారు.వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈనెల 10వ తేదీ నుండి జిల్లాలోని అన్ని (రేషన్ షాపుల) ద్వారా ప్రజా పంపిణీ బియ్యం పంపిణీ చేయబడుతుందని ఆయన తెలిపారు.ఈ తనిఖీ ల్లో ఆయన వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఎం.రోజా రాణి, డి.యం. సివిల్ సప్లై, తహసిల్దార్ దేవరుప్పుల డి.టి పౌరసరఫరాల శాఖ తదితరులు ఉన్నారు.




# ఘనంగా పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వికారాబాద్,విశాల భారతి:**పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కోలాహలంగా ఘనంగా జరిగాయి .ఈ వేడుకలకు మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అయుబ్ అన్సారీ, దారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాములు, జిల్లా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్ లో బోనాలు పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు-విశాలభారతి :**

ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో గురువారం గాంధీభవన్ లో ఆషాఢ మాసం బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించారు. దీంతో పాటు పెంచిన కూరగాయల ధరలు వెంటనే తగ్గించాలని నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలతో కలిసి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# పల్లెలు ప్రగతికి ప్రతీకలు





- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **గుమ్మడిదల, నాగిరెడ్డిగూడెంలలో 3 కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**
- **రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీ**

**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె ప్రగతికి ప్రతీకగా నిలవడంతో పాటు, దేశంలోని ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు నాగిరెడ్డిగూడెం గ్రామంలో 3 కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, అంగన్వాడీ భవన నిర్మాణాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఒకే రోజు మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి నిదర్శనమైఅన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన తెలంగాణ పల్లెలు నేడు దార్శనికుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె అభివృద్ధి పథంలో దూసుకొని వెళుతుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు రావడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏకతాటిపై సమన్వయంతో పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహకారంతో శర వేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, ఎన్నికల అనంతరం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సమన్వయంతో పని చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్, గుమ్మడిదల సర్పంచ్ నరసింహారెడ్డి, నాగిరెడ్డిగూడెం సర్పంచ్ హనుమంత్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.






# అభివృద్ధిలో ఆదర్శంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ

- **మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :**అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ మరియు బంధం కొమ్ము నుండి అమీన్ పూర్ వరకు నిర్మించనున్న 150 అడుగుల రహదారి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్దేశించిన గడువులోగా మార్కెట్ నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బంధం కొమ్ముఅమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ప్రభుత్వం ఇటీవల విద్యుత్ పనుల కోసం 4 కోట్ల 50 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నూతన రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్ పూర్ మున్సిపల్ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కేసీఆర్ సర్కార్ కృషి






- **బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**
- **మత్సశాఖ జిల్లా పాలకవర్గానికి సన్మానం**

**పటాన్ చెరువిశాలభారతి :**మత్స్యకారుల సంక్షేమానికి కేసీఆర్ సర్కార్ కృషి చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం ముదిరాజ్ అన్నారు. నూతనంగా నియమితులైన సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ గున్నాల నర్సింలుతో పాటు డైరెక్టర్లను నీలం మధు ముదిరాజ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగు నింపుతున్నారని చెప్పారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చెరువులు, కుంటల్లో వంద శాతం సబ్సిడీ కింద చేప పిల్లలను అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించించాయని విమర్శించారు. తెలంగాణలో మత్సరంగానికి ఊపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని ప్రశంసించారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో గుక్కెడు మంచినీళ్ల కోసం గోసపడ్డ ప్రాంతం నేడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్న స్థితికి వచ్చాయన్నారు. జిల్లా మత్స్యకార శాఖ కార్యవర్గంలో ముగ్గురు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఉండటం గర్వించదగ్గ విషయం అని ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా మత్స్యశాఖ కార్యవర్గం నీలం మధు ముదిరాజ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్లు చాపల హనుమంతు, మీర్ దొడ్డి నాగేష్, సుంకరబోయిన మహేష్, నాగరాజు, గారెల శ్రీను, మస్కురి ఆగమయ్య, బెస్త లాలప్ప, తెనుగు లక్ష్మిరమేష్, ఉప్పరి వెంకటేశం, టేకు లక్ష్మణ్, సభ్యులు, పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం...

**-తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్..**

హైదరాబాద్,విశాల భారతి: ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆయన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.గురువారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి మాట్లాడారు..ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు ఆయన సేవలు చిరస్మరణీయం. ఆయన మార్గం ఆచరణీయం అన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా



అణగారిన తరగతుల అభ్యున్నతికి ఆయన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు ప్రేమ్ కుమార్ జైన్, టి.జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శులు రాజు నాయక్, జక్కిలి ఐలయ్య, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, అధికార ప్రతినిధులు సూర్యదేవర లత,దామర సత్యం, ముప్పిడి గోపాల్, కార్యనిర్వక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దేవరుప్పుల విశాలభారతి:** మండలకేంద్రానికి చెందిన గట్టగళ్ళ రాజు(42) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు.అయితే మృతుడు రాజుకు ముగ్గురు కుమార్తెలు కాగా రాజు మరణించిన విషయాన్ని తెలుసుకొని చలించిన పదవతరగతి మిత్రులు ఒకరికొకరు వాట్సప్ లలో తమకు తోచిన పారితోషికాన్ని జమచేశారు. అలా జమచేసిన మిత్రుల డబ్బులు '16 వేల రూపాయలు' కాగా '4 వేల రూపాయలను జర్నలిస్ట్ గుండు సుధాకర్ 'కలిపి మొత్తం '20 వేల రూపాయల'ను రాజు కుటుంబ సభ్యులకు అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆర్థిక సహాయం అందజేసిన వారు నల్ల మధు, జె.బలరాం,రెడ్డిరాజుల రమేశ్(సర్పంచ్), ఆలకుంట్ల వెంకన్న,సిహెచ్.రమేశ్,యామ ఆంజనేయులు ,ఎలుక సుచరిత రెడ్డి,మహ్మద్ యాకూబ్ పాష,రంగు యాదగిరి, బస్వ యాకయ్య, బిళ్ళ సోమిరెడ్డి,కారుపోతుల సారంగపాణి,అంబటి యాకయ్య, వరికెల రతన్ జీ, మహ్మద్ యాకూబ్,మహ్మద్ అబ్దుల్ నభి, శీల లక్ష్మణ్,వంగాల యాకయ్య, రుద్రోజు చారి, ఉప్పుల విజయ్,చంద్రకళ. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు సోమ నర్సయ్య, రాజు కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శం

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి:** దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామంతో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, చంద్రకుమార్, అజ్మత్, ఆర్.శంకరయ్య, దప్పు యాదయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



**దేవరుప్పుల విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సిఐటియు మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం త్రాగునీరు సరఫరా ఇతర పనుల్లో పాల్గొంటున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని.. జిల్లాలోని బిల్ కలెక్టర్లు ఎలక్ట్రీషన్లు గుమస్తాలు పంపు ఆపరేటర్లు స్వీపర్లు పారిశుద్ధ కార్మికులుగా ట్రాక్టర్ డ్రైవర్లుగా పని చేస్తున్నారని.. పారిశుధ్యం పన్నుల వసూలు ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని.. కేటగిరీని బట్టి వేతనాలు చెల్లిస్తున్నారని వీరిని మల్టీపర్పస్ సర్కార్లుగా గుర్తించిందని.. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని.. 11వ పిఆర్సి లో నిర్ణయించిన కనీస వేతనం 19వేలు చెల్లించాలని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం అందజేత తదితర డిమాండ్లతో గురువారం నుంచి నిరుదిక సమ్మె తలపెట్టనైనదని.. సమ్మెకు సిఐటియు, ఏఐటియుసి, టీజీకేబియు, ఐఎఫ్ టీయు తదితర సంఘాలు మద్దతు పలుకుతున్నాయని.. వర్షాలు ప్రారంభమైన తరుణంలోనే కార్మికులు సమ్మెకు దిగడంతో గ్రామాల్లో పారిశుధ్యం దెబ్బతినే అవకాశం ఉంది త్రాగునీటి సరఫరా పైన ప్రభావం పడుతుంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారని.. పంచాయతీలలో అరకొర వేతనాలకు సేవలు అందిస్తున్న కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని.. సమస్యలు పరిష్కరించే వరకు నిరుదిక సమ్మె కొనసాగిస్తామని అన్నారు. కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకట్ రెడ్డి, కోశాధికారి గణగాని ఉప్పలయ్య, ఉప్పుల ఐలయ్య, బిక్కు, మడికొండ నరసయ్య, రాములు, లక్ష్మి, సుధాకర్, కమలమ్మ ,ధనమ్మ పాల్గొన్నారు.



## బాధిత కుటుంభాలకు బియ్యం పంపిణీ

**మణుగూరు విశాలభారతి:** రామానుజవరం గ్రామ నివాసి పాలూరి నారాయణ గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఆ విషయం గ్రామ బిజేపి నాయకుల ద్వారా తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీజేపీ జిల్లా నాయకులు భూక్యా తార ప్రసాద్ తమ వంతుగా 25 కేజీల బియ్యం, బీజేపీ పినపాక నియోజక వర్గ కన్వీనర్ భిక్షపతి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో మణుగురు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ , దాసరి వెంకటేశ్వర్లు , దుగ్గి.బ్రహ్మతేజ తదితరులు పాల్గొన్నారు.

# అరికెల వెనుక ఆంధ్రశక్తులు



## కాంగ్రెస్ రూరల్ టికెట్ నర్సారెడ్డికే

- మండవ మధ్యవర్తిత్వం చంద్రబాబు దౌత్యం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్...
- ఇంకా ఊహాలోకంలోనే విహరిస్తున్న నగేశ్‌రెడ్డి, డాక్టర్ భూపీతి రెడ్డి...
- ప్రచారరథంలో ప్రచారం షురూ చేసిన నగేశ్ రెడ్డి... ఇంటింటికి తిరిగేందుకు రెడీ అయిన డాక్టర్ సాబ్
- పుంజుకోని బీజేపీ కాంగ్రెస్‌లో అరెకెలను స్వీకరించని ఆశావహులు అంతిమంగా బీఆరెస్‌కే మేలు

**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి:** టికెట్ల లొల్లి అప్పుడే స్టార్ట్ అయ్యింది. బీఆరెస్ సిట్టింగులకే ఈసారీ టికెట్లిస్తామని చెప్పినా.. ఎవరికి ఇస్తుందో.. చివరకు ఎవరికి ఎసరు పెడుతుందో తెలియని తికమక, ఆందోళన ఆ పార్టీ నేతల్లో ఉండగా... బీజేపీ, కాంగ్రెస్‌లు మాత్రం ఇంకా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నాయి. అయితే నిజామాబాద్ జిల్లా విషయానికి వస్తే బీఆరెస్ నుంచి సిట్టింగులకే అనే ప్రచారమే ఉంది. ఎవరిని తప్పిస్తారో తెలియదు. ఇక బీజేపీలో అర్వింద్ హవా నడుస్తుంది. బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించే క్రమంలో సక్సెస్ అయిన అర్వింద్... జిల్లాపై మొత్తం తన పెత్తనాన్ని నిలబెట్టుకునేందుకు రెడీ అయ్యాడు. ఇప్పుడు ఇదంతా చెప్పడం దేనికంటే.. రూరల్ నియోజకవర్గం నుంచి అరికెల నర్సారెడ్డికి టికెట్ కన్‌ఫాం అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మొన్నటి వరకు ఇక్కడి నుంచి డాక్టర్ భూపతిరెడ్డికే టికెట్ అని ప్రచారం ఉంది. భూపతిరెడ్డిపై కొంత సానుభూతి కూడా ఉండే. కానీ మధ్యలో అర్వింద్‌ను కలవడం.. పార్టీ టికెట్ ఆశిస్తే తను ఇప్పుడే చెప్పలేనని చెప్పినట్టు బాహాటంగానే అర్వింద్ మీడియాకు చెప్పడంతో భూపతిరెడ్డికి కాంగ్రెస్‌లో పరపతి తగ్గింది. మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కాట్‌పల్లి నగేశ్ రెడ్డి కూడా రూరల్ టికెట్ ఆశించాడు. ఏకంగా ప్రచార రథాన్నే రెడీ చేసుకుని గురువారం నియోజకవర్గంలో తిరగడం కూడా స్టార్ట్ చేశాడు. తనకే టికెట్ ఇవ్వలనే సంకేతం అధిష్టానికి ఇద్దామని. కానీ ఎవరికీ తెలియని, అంతు చిక్కని విషయం,బయట బాహాటంగా చెప్పలేని అంశం ఏంటంటే.... అరికెలకు టికెట్ కన్ఫాం చేసేశారు. అదేంటీ.. నిన్న మొన్న పార్టీలో చేరిన అరికెలకు ఎలా టికెట్ ఇస్తారు..? అని ఆశ్చర్యపోవడం తథ్యం. తిరుగుబాటు బావుటా చడనున్నాం. సహాయ నిరాకరణా చూడనున్నాం. ఇదంతా తెలిసిందే. కానీ దీని వెనుక ఎవరున్నారు. అరికెలకు రూరల్ టికెట్ ఎలా సాధ్యమయ్యింది..? రేపు ఇదే ప్రశ్న అందరి నోటా చర్చకు రానుంది. మండవ వెంకటేశ్వరరావు అరికెలకు టికెట్ ఇప్పించుకునే విషయంలో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో రేవంత్‌రెడ్డితో మాట్లాడి టికెట్ ఇప్పించుకునేలా చేశాడు మండవ. దీంతో ఇప్పటి వరకు ఊహాలోకంలో, భ్రమల్లో తేలియాడుతున్న డాక్టర్ భూపతిరెడ్డి, కిషన్ రెడ్డిల ఆశలకు గండిపడినట్టయ్యింది. ఈ విషయం జిల్లా పార్టీ అధినాయకత్వానికి కూడా ఇంకా క్లారిటీ చెప్పలేదు. అతను కూడా సర్వేల ఆధారంగా ఇంకా భూపతిరెడ్డి పేరే చెబుతూ వస్తున్నాడు. కానీ అరికెల మాత్రం తనకు పెద్దల నుంచి వచ్చిన ఆశీర్వాదం, టికెట్ కన్ఫర్మేషన్‌తో జోరు మీద ఉన్నాడు. అందరినీ కలుస్తున్నాడు. వీలైనంత మందిని బీఆరెస్ నుంచి గుంజాలని చూస్తున్నాడు. ఇక్కడి నుంచి ఈసారి బాజిరెడ్డి గోవర్ధన్ కాకుండా అతని తనయుడు బాజిరెడ్డి జగన్‌కు టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే తమ గెలుపు సునాయసంగా ఉంటుందని ఎవరికి వారే అంచనాలు వేస్తున్నారు. కానీ బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఉన్న ఇమేజ్.. బీఆరెస్‌కు ఉన్న తిరుగులేని పట్టు ముందు అరికెలే కాదు.. ఎవరూ నిలబోరనేది ఇప్పుడు సర్వేలు చెబుతున్న నిజాలు. మొత్తానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో టికెట్ల లొల్లి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు జిల్లాలో కాంగ్రెస్ నుంచి బోధన్‌లో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేరు మాత్రం ఖరారుగా ఉండే. ఇప్పుడు రూరల్ లిస్టులో అరికెల పేరు చేరింది. బీజేపీ నుంచి ఆర్మూర్ నుంచి రాకేశ్ రెడ్డి పేరు మాత్రమే అనధికారంగా ఓకే చెసినట్టు ప్రచారం జరుగుతోంది. అంతకు మించి ఎక్కడా ఎవరూ అభ్యర్థులను ఖరారు చేయలేదు. కానీ ఎన్నికల వేడి మాత్రం రాజుకుంది. రాజకీయం రసకందాయంలో పడింది.



## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**విశాలభారతి వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని రాష్ట్ర సంఘం జేఏసీ ఆదేశాల మేరకు గురువారం సమ్మెలో భాగంగా వాజేడు మండల కేంద్రంలో 17 గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని అర్హతను బట్టి బిల్ కలెక్టర్గా కరోబార్ గ్రామ పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని ఆదివారం సెలవు పండగ సెలవు ఇవ్వాలని గ్రామపంచాయతీ జీవో నెంబర్ 60ప్రకారం15600 కరోబార్ పంపు ఆపరేటర్స్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ 19500 ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 4 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా వాజేడు సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విక్రాంత్ మరియు సిపిఎం జిల్లా నాయకులు దెబ్బకట లక్ష్మయ్య సమ్మెకు సంఘీభావం తెలియజేశారు కార్మిక సంఘం వాజేడు నాయకులు సత్యనారాయణ ప్రసాద్ తుర్రం శ్రీనివాస్ చిన్న ఆదినారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సిపిఎం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# పేదవాడి భూమి కోసమే కమ్యూనిస్టులు

- భూ పోరాటాలు కొనసాగుతాయి
- తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




**విశాలభారతి ఖమ్మం :**ప్రభుత్వ అసమర్థ విధానాలతో నివాస స్థలాలు లేని పేదవారికి భూమి సాధించే వరకు కమ్యూనిస్టులు రాజీలేని భూ పోరాటాలు కొనసాగిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కినపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూ పోరాట కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా కర్ణం రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుడిసె వాసులను ఉద్దేశించి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు కట్టించి ఇస్తానని వాగ్దానాలు పలికిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న నేటికీ పేదవాడికి భూమి ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వాల వలన కమ్యూనిస్టుల నాయకత్వంలో భూ పోరాటాలు కొనసాగుతున్నాయి, భూమి రేట్లు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో పేదవాడికి ఇంటి స్థలం తీరని కోరికగా మారిపోయిందని ఇంటి స్థలాలు ఇవ్వడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత కాబట్టి ఇప్పటికైనా కమ్యూనిస్టులు కొనసాగించే భూ పోరాటాలను గుర్తించి అట్టి స్థలాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ఎకరాలలో వేలాది గుడిసెలు పేదలచే వేయించి అట్టి స్థలాలను సాధించుకున్న చరిత్ర సిపిఐ కి ఉందని వాటి స్ఫూర్తితో పేదలు ఐకమత్యంగా ఉండి గుడిసెలు వేసుకున్న స్థలాన్ని సాధించేవరకు విశ్రమించొద్దని సిపిఐ అండతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాసు గౌడ్, నెల్లూరు నాగేశ్వరరావు, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బసవ కొమరయ్య, దొంతు రామ్మూర్తి, బూర్గుల కృష్ణ, అప్పల వెంకన్న, వీరన్న, రవి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు గిరిజన యూనివర్సిటీ పై మోడీ స్పష్టత ఇవ్వాలి



**మహబూబాబాద్ విశాల భారతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటే తాను గుడ్డలు అని గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోట్యానాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గుగులోతు భీమా నాయక్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి , ఇప్పటివరకు తరగతులు,ప్రారంభించకపోవడంతో గిరిజనులకు,గిరిజన విద్యార్థుల పై ఏ విధమైన వ్యత్యాసం చూపిస్తుందో అర్థమవుతుందో అన్నారు. పక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో యూనివర్సిటీ ప్రారంభించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా పేదలకు ఎకౌంట్లో 15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైపోయిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఓటు వేసే సమయంలో 400 వున్న గ్యాస్ సిలిండర్కు దండం పెట్టి వెళ్లిన మోడీ మీరు, ఈరోజు గ్యాస్ ధర 1100 కి ఎలా పెంచుతారు, అంటే పేదలకు మోసం చేయడానికే ప్రభుత్వాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పెంచిన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కేంద్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బయ్యారం లో ఉక్కు కర్మాగారం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఇవన్నీ రేపటి వరంగల్ మీటింగ్లో నోరు విప్పాలని వారు అన్నారు. సమస్యలు పరిష్కరించాకే తెలంగాణకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.హెచ్.పి.ఎస్ పార్లమెంట్ నాయకులు వినోద్ నాయక్,జిల్లా కన్వీనర్ విష్ణు నాయక్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు రాందాస్ నాయక్, జిల్లా నాయకులు బాలాజీ నాయక్, వీరన్న నాయక్, సోము నాయక్, బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సరైన వైద్యంతో బొల్లికి చెక్

**బొల్లి అంటే ఏమిటి?:**
బొల్లి అనేది స్కిన్ పిగ్మెంటేషన్ కోల్పోవడం వల్ల చర్మంపై తెల్లటి మచ్చలు లేదా ప్యాచ్‌లు ఏర్పడతాయి. దీన్నే మనం బొల్లిమచ్చ అంటూ ఉంటాం. ఇది ఎందుకు వస్తుందో ఖచ్చితమైన కారణం తెలియదు, ఇది ఏ వయస్సులోనైనా రావచ్చు, కానీ తరచుగా 20 ఏళ్లలోపు వ్యక్తులలో కనిపిస్తుంది. వారిలో చాలా మంది పిల్లలు మరియు కౌమార దశలో ఉన్నవారికి వస్తూ ఉంటుంది. ఇది వైద్యపరంగా ప్రమాదకరం కాదు. ఇది చర్మ క్యాన్సర్‌తో సమానం కాదు.ఇది అంటువ్యాధి కాదు, అనగా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తి సోకదు.నిజానికి, బొల్లితో బాధపడుతున్న చాలామంది అందరిలాగే ఆరోగ్యంగా ఉంటారు. చర్మం దాని వర్ణద్రవ్యం కోల్పోవడం ప్రారంభమయ్యే దీర్ఘకాలిక పరిస్థితి.

**కారణాలు:**
- రోగనిరోధక వ్యవస్థలో మార్పులే బొల్లికి ప్రధాన కారణం.
- చాలా సందర్భాలలో, ఇది జన్యుపరంగా సంభవిస్తుంది.
- జుట్టు రంగు మరియు చర్మం రంగు మెలనిన్‌ను ఉత్పత్తి చేసే మెలనోసైట్‌లచే నిర్ణయించబడుతుంది. ఆ మెలనోసైట్ మెలనిన్ ఉత్పత్తిని ఆపివేస్తే బొల్లి సంభవిస్తుంది.
- కొన్ని సందర్భాల్లో, వడదెబ్బలు దీనికి కారణం. నల్లటి చర్మం ఉన్నవారు బొల్లి వల్ల ఎక్కువగా ప్రభావితమవుతారు.
- పారిశ్రామిక రసాయనాలు (కెమికల్స్) బొల్లికి కారణమయ్యే మెలనిన్ ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తాయి.

**లక్షణాలు:**
ప్రధాన లక్షణం చర్మంపై తెల్లటి పాచెస్, ఐబాల్ లోపలి పొరలో రంగు మారుతుంది. చర్మం పాచెస్‌గా మారి లేత తెలుపు రంగులోకి మారుతుంది అలాగే శరీరంలోని వివిధ భాగాలలో కనిపిస్తుంది. చర్మం,నోరు మరియు ముక్కు లోపలి భాగాలపై ఉన్న వెంట్రుకలు కూడా లేత తెలుపు రంగులోకి మారుతాయి. ముందుగా సూర్యరశ్మికి గురయ్యే చర్మం బయటి భాగంలో పాచెస్ మొదలవుతాయి. తెల్లటి మచ్చలు సక్రమంగా ఉండవు మరియు చర్మంలో చికాకు, అసౌకర్యం మరియు పొడిబారడానికి కారణమవుతాయి. కొంతమంది వ్యక్తులు శరీరంలోని కొన్ని భాగాల ద్వారా మాత్రమే ప్రభావితమవుతారు,కొందరు శరీరంలోని రెండు వైపులా ప్రభావితమవుతారు. మరి కొందరిలోఒక నిర్దిష్ట భాగానికి మాత్రమే పరిమితం చేయబడినందున లక్షణాలు వేర్వేరు వ్యక్తులకు భిన్నంగా ఉంటాయి.

**నివారణలు:**
- కొన్ని చిట్కాలను అనుసరించడం ద్వారా బొల్లిని నివారించవచ్చు.
- నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచి, దానిని నివారించవచ్చు.
- ఆకు కూరలు, అరటిపండ్లు, యాపిల్స్ వంటి పండ్లను తీసుకోవడం వల్ల దీనిని నివారించవచ్చు.
- తెల్లటి పాచెస్ ఏర్పడకుండా ఆల్కహాల్, కాఫీ,రెడ్ మీట్ తీసుకోవడం తగ్గించుకోండి.
- విటమిన్ బి, సి, అమినో యాసిడ్స్ మరియు ఫోలిక్ యాసిడ్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఈ వైట్ ప్యాచ్‌లను నివారించవచ్చు.
- చర్మం గాయాలు, కాలిన గాయాలు, సన్ బర్న్స్ ద్వారా ప్రభావితమైనప్పుడు చర్మ వర్ణద్రవ్యం కణాలు నాశనం అవుతాయి. లోతైన చర్మపు గాయాలు మరియు కాలిన గాయాలను నివారించడం దీనిని నివారించవచ్చు.

**తరచుగా అడుగు ప్రశ్నలు**

**1. ఇది ఎలా ప్రారంభమవుతుంది?**
మెలనోసైట్లు మెలనిన్ ఉత్పత్తిని నిలిపివేసినప్పుడు, శరీరంపై తెల్లటి మచ్చలు ఏర్పడతాయి.ఇది తరచుగా సూర్యరశ్మికి గురైన శరీర భాగాలపై కనిపిస్తుంది. మరియు నెమ్మదిగా శరీరం అంతటా వ్యాపిస్తుంది. బొల్లికి ప్రధాన కారణం పిగ్మెంటేషన్ కోల్పోవడం. ఇది పురుషులు మరియు స్త్రీలలో సమానంగా కనిపిస్తుంది.

**చికిత్సల రకాలు**
- నాన్-కల్చర్డ్ ఎపిడెర్మల్ సెల్యులార్ డ్రాఫ్టింగ్
- స్టెరాయిడ్ క్రీమ్లు
- UV థెరపీ
- ఎక్సైమర్ లేజర్
- డిపిగ్మెంటేషన్
- మైక్రో టాటూయింగ్

**2. ఇది వంశపారంపర్యమా?**
ఇది తరచుగా ఒకే కుటుంబంలోని వివిధ వ్యక్తులలో సంభవిస్తుంది. బొల్లితో బాధపడేవారిలో దాదాపు 30 నుండి 40% మంది కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. ఇది తల్లి నుండి బిడ్డకు బదిలీ అయ్యే అవకాశాలు 5% ఉన్నాయి. కానీ ఇప్పటికీ, ఇది వంశపారంపర్యంగా ఎలా మరియు ఎందుకు అనేదానికి నిర్దిష్ట రుజువు లేదు.

**3. వ్యాప్తి చెందకుండా మనం ఆపగలమా?**
అవును, మనం తక్షణ మందుల ద్వారా బొల్లి వ్యాప్తిని ఆపవచ్చు. శరీరంపై తెల్లటి పాచెస్‌ని గుర్తించిన తర్వాత వెంటనే చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి శరీరం అంతటా వ్యాపించకుండా ఆపవచ్చు.

**4. బొల్లి చర్మ క్యాన్సర్‌కు కారణమవుతుందా?**
కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్ బారిన పడిన వారు కూడా బొల్లి బారిన పడుతున్నారు. అయితే ఇది క్యాన్సర్‌కు కారణమవుతుందనడానికి ఇప్పటి వరకు ఎలాంటి రుజువు లేదు.

**5. ఒత్తిడి వల్ల బొల్లి వస్తుందా?**
బొల్లి ఒత్తిడి వల్ల కలుగదు కానీ, మెలనోసైట్లు మెలనిన్ ఉత్పత్తిని ఆపివేస్తే అది సంభవిస్తుంది. ఇది ఒత్తిడితో పెరిగిన సందర్భాలు ఉన్నాయి. ఒక వ్యక్తి ఇప్పటికే బొల్లి బారిన పడినట్లయితే, అతను ఒత్తిడికి గురైనట్లయితే తెల్లటి మచ్చలు శరీరంపై వ్యాపిస్తాయి.



**6. బొల్లికి అరటిపండ్లు మంచివా?**
శరీరంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటే, మెలనోసైట్లు బొల్లికి కారణమయ్యే మెలనిన్ ఉత్పత్తిని ఆపివేస్తాయి. కాబట్టి దీనికి ప్రత్యేక ఆహారం లేదు. ఒక నిర్దిష్ట పండు లేదా ఆహారం దానిని నయం చేయదు. వివిధ పండ్లు మరియు కూరగాయల నుండి సరైన మరియు పూర్తి పోషకాహారం దీనిని నిరోధిస్తుంది.

**7. బొల్లికి పాలు మంచిది కాదా?**
పాలు బొల్లికి కారణమవుతాయని చాలా మంది నమ్ముతారు.అయితే ఇది కేవలం అపోహ మాత్రమే. పాలలో కాల్షియం మరియు పోషకాహార స్థాయిలు ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. కాబట్టి బొల్లి వ్యాధి ఉన్నవారికి పాలు ముఖ్యమైన మరియు మంచి ఆహారం.

**8. ల్యూకోడెర్మా మరియు బొల్లి మధ్య వ్యత్యాసం**
ల్యూకోడెర్మా మరియు బొల్లి మధ్య తేడా లేదు. ల్యూకో అంటే తెలుపు మరియు డెర్మా అంటే పాచెస్. దీనికి మరో పేరు ల్యూకోడెర్మా.!

**చికిత్స**

బొల్లికి శాశ్వత నివారణ లేదు, దాని వ్యాప్తిని ఆపడం మాత్రమే చికిత్స. చికిత్సను ప్రారంభ దశలోనే మొదలుపెడితే మెరుగ్గా పనిచేస్తుంది. తెల్ల మచ్చలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంటే, చాలా వేగంగా వాటిని నయం చేయవచ్చు. చర్మ భాగాలలో ఎక్కువ వెంట్రుకలు ఉన్నట్లయితే, తక్కువ వెంట్రుకలు ఉన్న చర్మ భాగాలతో పోల్చినప్పుడు కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, ఎందుకంటే జుట్టులోని వర్ణద్రవ్యం చర్మం యొక్క పై ఉపరితలంపైకి వెళ్లి చర్మాన్ని తిరిగి రంగులోకి మారుస్తుంది. అలాగే చాలా వేగంగా కోలుకునే చర్మం భాగాలు ముఖం, ఛాతీ, చేతులు, కాళ్లు,మణికట్టు మరియు పాదాలు.



డాక్టర్.మనోజ్ కుమార్
(మెడికల్ఆఫీసర్



# జంతు ప్రేమికులు పెంపుడు కుక్కల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు

**సూర్యాపేట విశాలభారతి:** జంతు ప్రేమికులు పెంపుడు కుక్కల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ జూనోసిస్(సంక్రమణ వ్యాదులు) దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కుక్కల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అనేక రకాల కుక్కల పెంపుదల జరుగుతుందని, ఈ క్రమంలో వాటి ద్వారా అనేక రకాల జబ్బులు మనుషులకు సంక్రమించే అవకాశం ఉందన్నారు. అనంతరం ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి జానయ్య మాట్లాడుతూ కుక్కల ద్వారా సంక్రమించే వ్యాధులలో రేబిస్ వ్యాధి అతి ప్రాణాంతకమైందని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాదిలో సుమారు 15 మిలియన్ల మందికి పైగా ఈ వ్యాధి బారున పడుతున్నట్లు చెప్పారు. అందుకు జంతు ప్రేమికులు కుక్కల పెంపుదలపై పూర్తి అవగాహన కలిగి ఉండి తమ ప్రాణాలను రక్షించుకోవాలన్నారు.కుక్కల ద్వారా వచ్చే వ్యాధుల నుండి మనుషులను రక్షించుకోవడం కోసం 1980 సంవత్సరంలో డాక్టర్ లూయిస్ ఫ్యాక్చర్ రేబిస్ వ్యాధి నివారణకు టీకా కనుగొన్నట్లు చెప్పారు.జంతు ప్రేమికులు తమ కుక్కలను చేతిలో పట్టుకొని తిరిగిన అనంతరం చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. మనుషులు జంతువులను ఎంత ప్రేమించిన తమ నోటి వద్దకు తీసుకోరాదని వెల్లడించారు.ఈ నివారణ చర్యల్లో భాగంగా గురువారం 250 కుక్కలకు టీకా వేసినట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.హర్షవర్ధన్ మాట్లాడుతూ జంతు ప్రేమికులు వైద్యులు చెప్పే సలహాలు,సూచనలను తూచ పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో డా.గోపి,డా.శ్రీనివాస్ రెడ్డి, డా.కిరణ్,డా.జయసుధ,సిబ్బంది సౌజన్య,వేణు తదితరులు పాల్గొన్నారు.





# నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ

**నూతనకల్, విశాలభారతి:** పుట్టినరోజు వచ్చిందంటే అందరూ తన ఫ్రెండ్స్ కు దావతులు ఇస్తూ కేక్ కట్ చేయడం సహాజంగా ఉంటుంది. కానీ చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల తిరుమలేష్ అనే యువకుడు తన పుట్టిన రోజును నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆలోచించి తన పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి బత్తుల బిక్షం జ్ఞాపకార్ధంగా చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్దిని విద్యార్దులకు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేసినట్లు తెలిపారు. పుట్టినరోజు విద్యార్థులతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజును నలుగురు ఉపయోగపడే విధంగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రమేష్,బిక్షం, రేణుక, వెంకటమల్లమ్మ , యువతీ,యువకులు పాల్గొన్నారు.



# లింబాద్రి గుట్టపై హుండీ లెక్కింపు

**బాల్కొండ విశాలభారతి:** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి లింబాద్రి గుట్టపై గురువారం అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త నంబి పార్థసారథి,ఇన్ స్పెక్టర్ కమల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు.దాదాపు 20 మంది సభ్యులతో లెక్కించారు. హుండీ లెక్కింపుతో పాటు దేవాలయ భూములను కౌలుకు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం లెక్కింపు చేయగా మూడు నెలల 10 రోజులకు హుండీ ద్వారా రూ. 8,46,290 రాగ,అన్నదాన హుండీ నుండి రూ.74,920 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.



# పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చెయాలి

**నూతనకల్ విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికుల మండల జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేసి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలన్నారు పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్కు 19వేల రూపాయలను అమలు చేయాలని , జీవో నెంబర్ 60 ప్రకారం శ్రీపర్లకు 15,600 రూపాయలను, పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్లకు, డ్రైవర్లుకు ,కారోబార్లుకు, బిల్ కలెక్టర్లకు ,19500 అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అనపర్తి జ్ఞాన సుందర్ సంఘీభావం ప్రకటించి వారితోపాటు సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు.



# గ్రామాల అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యం

- 2 కోట్ల రూ.వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పినపాక విశాలభారతి:** పినపాక మండలం నారాయణపురం నుండి మడతనకుంట వరకు సుమారు 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. తొలిత గ్రామానికి విచ్చేసిన వారికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున డప్పు చప్పులతో మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు.
ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా సాగుతుంది అన్నారు. అభివృద్ధితోపాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి తెలిపారు.సీఎం కేసీఆర్ ఆశీస్సులతోనే పినపాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని అన్నారు, పల్లెల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. స్వరాష్ట్రలో సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం విద్య వైద్య ఉపాధి రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని వర్గాల మన్నన్నలు ఆదుకుంటూ అభివృద్ధి ప్రదాతగా నిలిచారని అన్నారు.



# ఘనంగా శ్యాంప్రకాష్ ముఖర్జీ జయంతి వేడుకలు

**సూర్యాపేట, విశాల భారతి:** శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేట బిజెపి పట్టణ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి Abid, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ, పోలగాని ధనుంజయ్ గౌడ్,బూర మల్సూర్ గౌడ్, పట్టణ నాయకులు దాసరి వెంకన్న యాదవ్, 15 వ వార్డ్ అధ్యక్షులు జోగం శ్రీనివాస్,23 వ వార్డు అధ్యక్షులు బొజ్జ పరశురాములు, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# 'జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని అందుకుందాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** భారత జాతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనన్యసామాన్యమని, ఆ నేత స్ఫూర్తిని ప్రస్తుత తరం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అట్టడుగువర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, నాయకులు తూళ్ల నర్సింహ గౌడ్, జగ్జీవన్‌రాం ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ మల్లెల ఉపేందర్, దేవరకొండ బాలయ్య, మల్లెల శివకుమార్, మల్లెల రామకృష్ణ, మల్లెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీవిజ్ఞాన్" విద్యార్థినికి సీఐ రమేష్ అభినందన



**మణుగూరువిశాలభారతి:**మండల పరిధిలోని గుట్టమాల్లారానికి చెందిన "శ్రీవిజ్ఞాన్ స్కూల్"విద్యార్థి గంగిశెట్టి బిందు కి 2023 పదవ తరగతి రీవెరిఫికేషన్ ఫలితాలలో జీ పీ ఏ 10/10 సాధించినందుకు మణుగూరు సీఐ ముత్యం రమేష్ విద్యార్థినిని శాలువా తో సత్కరించి గురువారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో నడుపుతూ తమ పిల్లలను చక్కగా చదివిస్తున్న తల్లి తండ్రులైన శ్రీనివాస్ని ప్రత్యేకం గా అభినందించారు. బిందు పది లో 10/10 సాధించి బాసర లో ట్రిపుల్ ఐటీలో చదవటం, చిన్న అమ్మాయి బిందు జీపీ ఏ 10/10 సాధించటం చాలా గర్వంగా ఉన్నది అని పేర్కొన్నారు. వారి చదువు విషయం లో ఆర్థిక భరోసా కల్పించారు. విద్యార్థిని బిందు కు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ సాంబశివారెడ్డి, ఆనంద్, కిషోర్ లు పాల్గొన్నారు.



# మూడవత్ వినోద్ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ సహాయం

**హుజూర్ నగర్ విశాలభారతి:** మట్టంపల్లి మండలం గుర్రంబోడు గ్రామనికి చెందిన మూడవత్ వినోద్ ఇటీవల కాలంలో ట్రాక్టర్ నడుపుతూ బోల్తా పడి మరణించడం జరిగింది.విషయం తెలిసిన ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి కుటుంబానికి రఘు చేయూత పథకం ద్వార 5000/ రూపాయలు ఓజో ఫౌండేషన్ హుజుర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కుక్కల వెంకన్న చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. నిరుపేద కుటుంబాలకు రఘు అన్న చేయూత పథకం ద్వారా అందిస్తున్న సేవలు తెలుసుకున్న గ్రామస్తులు ఓజో ఫౌండేషన్ సభ్యులు ఫోన్ ద్వారా ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్నకు తెలియజేశారు. స్పందించిన ఓజో ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లుట్ల రఘు సానుభూతి తెలుపుతూ వారి కుటుంబనికి ఓజో ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా కుక్కల వెంకన్న మాట్లాడుతు ఈ నియోజకవర్గంలో ఉన్న యువత డ్రైవింగ్ చేసేటప్పుడు నిదానంగా నడపాలి సలహాలు సూచనలు పాటించాలి అని సూచించారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రఘు అన్న చేయుత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలలోని పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదాసోత్ రవి నాయక్, నాగు నాయక్, సాయిబాబా, బాబు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల ఉచిత వైద్య శిబిరం

- మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలి
- డాక్టర్ స్రవంతి మీసాల



**సూర్యాపేట, విశాలభారతి :** గురువారం జిల్లా కేంద్రం ఐదవ వార్డు దురాజ్ పల్లి లోని ఆలేటి ఆటం ఆశ్రమం లో మానసిక వికలాంగులకు శ్రేష్ట హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మానసిక వికలాంగులను గుర్తించి వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రేష్ట హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ స్రవంతి మీసాల అన్నారు. ఆలేటి ఆటం ఆశ్రమంలో మానసిక వికలాంగులు నివాసం ఉంటున్న విషయం తెలుసుకుని వారి ఆరోగ్య పరిరక్షణ కోసం 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో అవసరం ఉన్న వారికి నెల రోజులకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మానసిక వికలాంగుల అందరికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రేష్ట హాస్పిటల్ సిబ్బంది,ఆలేటి ఆటం నిర్వాహకురాలు వనజ తదితరులు పాల్గొన్నారు.



# మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

**నడిగూడెం విశాలభారతి:** మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి గ్రామపంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కల్లు గీత కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ వర్కర్స్ సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రతి గ్రామపంచాయతీ వర్కర్ కు 10 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, అర్హత కలిగిన కార్మికులకు గ్రామపంచాయతీ కార్యదర్శులుగా సహాయ కార్యదర్శి లుగా నియమించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు 22 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు సంఘీభావంగా సిఐటియు కన్వీనర్ మల్లిల వెంకన్న, బృందావన పురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివా ఉబ్బుస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ తమ మద్దతు ప్రకటించారు.




# ఐక్యంగా ఉందాం సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

**కోదాడ విశాలభారతి:** సభ్యులందరి సహకారంతోనే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రథమ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ కోదాడను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు సభ్యులందరూ కృషి చేయాలి అన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే సమస్యల పరిష్కారానికి తప్పక సహకరిస్తానన్నారు. ఈ సందర్భంగా 2022 23 సంవత్సరానికి గాను జమా ఖర్చుల వివరాలు చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లు కొట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం సంఘ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి యర్రంశెట్టి లక్ష్మీనరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా సెక్రటరీ విద్యాసాగర్ రావు, చిగురుపాటి వరప్రసాద్, యం వెంకటేశ్వరరావు, రఘు, గడ్డం నరసయ్య, శోభారాణి, సోమయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



సామ బిక్షం రెడ్డి మరణం

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**నూతనకల్ విశాలభారతి:** నుతనకల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ బిక్షం రెడ్డి అనారోగ్యంతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య అక్కడికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ బిక్షం రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నుతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, నూతనకల్ సర్పంచ్ కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, కట్టా మల్లారెడజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జహంగీర్ మాజీ ఎంపీటీసీ పుల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్, బొడ్డుపల్లి అంజయ్య తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి మానవత్వం లేదు





**ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండవిశాలభారతి :** నల్గొండ పట్టణంలోని బర్కత్పుర లో కొద్ది రోజుల క్రితం స్టార్ ఫ్రూట్ మార్కెట్లో ఏసీ కంప్రెసర్ పేలడంతో ప్రమాదంలో కలీం సాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యలను పరామర్శించి మాట్లాడుతూ సంఘటన తెలిసిన వెంటనే రెండు కుటుంబాలకు లక్ష చొప్పున రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని పరామర్శించేందుకు రాలేకపోయారని అందుకు గాను గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు. కలీం సాజిత్ పిల్లల చదువుకునే ఖర్చును తానే భరిస్తానని ఎంపీ తెలిపారు ఈ ఘటనపై కలెక్టర్కు ముఖ్యమంత్రికి లేఖ రాశానని కనీసం బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల ఎగ్జిబియా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రెండు కుటుంబాలను ఆదుకోవాలని లేక రాసినప్పటికీ ఎవరు స్పందించలేదని అన్నారు మరోమారు లేఖ రాసి కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునే విధంగా కృషి చేస్తానన్నారు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రతి పేదవాడికి అండగా ఉంటామని పేదలకు అండగా ఉండాలని లక్ష్యం తోనే ప్రభుత్వ ఉండాలి తప్ప ప్రతిదీ రాజకీయంగా ఉండకూడదన్నారు.

## 'మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు'

**తుర్కయంజాల్ విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో సమ్మె నోటీసు అందజేసిన అనంతరం సీఐటీయూ నాయకులు ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఏరియర్స్ సహా కొత్త మెనూ ప్రకారం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అక్షయ పాత్ర సంస్థకు అప్పగించడాన్ని విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్



నాయకులు ఎంజే ప్రకాశ్ కారత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఆర్టి స్త్రీ బ్రాండెడ్ జువెలరీ షో..

**హైదరాబాద్ విశాలభారతి:** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హిమాయత్ నగర్ షోరూంలో ఆర్టి స్త్రీ బ్రాండెడ్ జువెలరీ షో విశిష్ట ఆభరణాల ప్రదర్శనను గురువారం షోరూంలో నిర్వహించారు.ఈ ఆర్టి స్త్రీ షోకు ముఖ్య అతిథులుగా మోడల్స్ శాలిని, మౌనిక, ప్రసన్న హాజరై వినియోగదారులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో బంగారం వజ్రాభరణాలు జాతి రత్నాభరణాలను ప్రదర్శించి షోను ప్రారంభించారు. అద్వితీయమైన కళా నైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడిన కళాత్మకి నిదర్శంగా ఈ షో నిలిచింది. ఆర్టి స్త్రీ షో లో ప్రత్యేక ఆకర్షణలుగా మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, జోల్ అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటున్నాయి. వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జువలరీ బ్రాండ్ సంబంధించిన మూలమైన సంస్థ మలబార్ గ్రూప్ అని హిమయత్నగర్ షోరూం హెడ్ మొహమ్మద్ నయీమ్ తెలిపారు. సంస్థ తన వార్షిక ఆదాయంలో సామాజిక సంస్థగత బాధ్యత రూపంలో ఆరోగ్యం ఉచిత విద్య నిరుపేదలకు గృహ నిర్మాణం మహిళా సాధికారత పర్యావరణ రక్షణ విభాగంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన వంతు సాయం అందిస్తుందని చెప్పారు. అంతేకాకుండా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆభరణాల వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా సింగపూర్ యూఎస్ఏ దేశాల్లో 320కి పైగా షో రూములతో విస్తరించుకుని ముందుకు సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలుదారులు వినియోగదారులు షోరూమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రజకుల ఆర్ధిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- **రజక సంఘాల సమితి రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ కొండూరు సత్యనారాయణ**

**హైదరాబాద్,విశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రజకుల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రజక సంఘాల సమితి రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే పనిని రజక సొసైటీలకే ఇవ్వాలని.. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జీవో నెంబర్ 102 ఉత్తర్వులను గురువారం సెక్రటేరియట్లో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ద్వారా సత్యనారాయణ అందుకున్నారు. త్వరలోనే విధివిధానాలు అన్ని ప్రభుత్వ శాఖలకు పంపిస్తామని ఈ యొక్క అవకాశాన్ని రజకులు సద్వినియోగం చేసుకోవాలని బుర్ర వెంకటేశం సూచించారని సత్యనారాయణ తెలిపారు. అనంతరం రజకుల అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్, కేటీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్స్ బసవరాజ్ కు కోడూరు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కోట్ల శ్రీనివాస్, రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ కొన్నె సంపత్, రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్లపాటి జయరాం, పగడాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి 25వేల నగదు బహుకరణ

**చిట్యాల విశాలభారతి:** 2022 23 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి ఊట్కూరి వినయ్ కుమార్ కు చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కొరివి వెంకన్న తన తండ్రి కొరివి బుచ్చయ్య జ్ఞాపకార్థం 25 వేల రూపాయల నగదు బహుమతిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి, ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్య నారాయణ ఆధ్వర్యంలో అందజేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థినీ , విద్యార్థులకు ప్రభుత్వ యూనిఫామ్ లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి మాట్లాడుతూ చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి 25 వేల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేసిన దాత కొరివి వెంకన్న అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమని , పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి దాతలు మరింతగా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. నగదు దాత కొరివి వెంకన్న మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి నగదు ప్రోత్సాహ బహుమతి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు . ఇకపై భవిష్యత్తులో కూడా ఇదే అనవాయితీ ని కొనసాగిస్తామని తెలిపారు. ఎస్.ఎం.సి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహం చాలా హర్ష ణీయమని, నగదు దాత కొరివి వెంకన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇమ్మడి వెంకన్న , విద్యార్థి తండ్రి బాలకృష్ణ , చిట్యాల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పధకాలను చూసి బీఆర్ఎస్ లో చేరికలు

- **సంక్షేమ పధకాలను చూసి బీఆర్ఎస్ లో చేరికలు**
- **ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నకిరేకల్ విశాలభారతి :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కొప్పోలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాల వారు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ లో గురువారం చేరారు .గ్రామంలో రూ.10 లక్షల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషముగా ఉన్నారన్నారు పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మల్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో దుర్గం శ్రవణ్ కుమార్, దోరేపల్లి ప్రశాంత్, బచ్చలకూరి అనిల్, బచ్చలకూరి భాస్కర్, చెదుపల్లి యేసు, దోరేపల్లి బుచ్చయ్య, నక్కల నాగార్జున, SK నాగుల్ మీరా చలకానీ సైదులు, ఆలకుంట్ల నరేష్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బంటు మహేందర్, సర్పంచ్ చింతమల్ల అశ్విన్ రాజ్, కప్పల చిరంజీవి, కొమిరిశెట్టి నరేష్, మట్టిపల్లి నాగరాజు,ఆలకుంట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**శాలిగౌరారం విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల మండల జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేసి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలన్నారు పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్కు 19వేల రూపాయలను అమలు చేయాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం శ్రీపర్లకు 15,600 రూపాయలను పంప ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్లు బిల్ కలెక్టర్లకు 19500 అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగేష్ ప్రధాన కార్యదర్శి వెంకన్న కోశాధికారి మల్లేష్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు బండి వీరయ్య గోని గంగారాములు సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పిపైఎల్ రాష్ట్ర కోశాధికారిగా ధరవత్ రవి ఎన్నిక

**మునగాల విశాలభారతి:** ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర ఎనిమిదో మహాసభలను 4,5 తేదీల్లో ఇల్లందు పట్టణంలో నిర్వహించడం జరిగింది. బుధవారం జరిగిన ప్రతినిధుల మహాసభలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గంలో రాష్ట్ర కోశాధికారిగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన దరవత్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ధరవత్ రవి మాట్లాడుతూ యువకులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువకులను ఐక్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో నోటిఫికేషన్ పేరుతో మరోసారి మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని వాటిని యువకులు నిరుద్యోగులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.





## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

- **ప్రతి వాహనదారుడు లైసెన్స్,ఇన్సూరెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలి**
- **మద్యం తాగి వాహనాలు నడపితే చర్యలు తప్పవు**
- **పరిమితికి మించి బడి పిల్లలను ఆటోలో తీసుకెళ్లకూడదు**
- **యస్.పి కె.అపూర్వ రావు**

**నల్లగొండ విశాలభారతి:** వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా యస్.పి అపూర్వ రావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాల పైన ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యస్.పి అపూర్వ రావు హాజరై మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపడంతో పాటు రోడ్డు భద్రత నియమాల పట్ల స్పష్టమైన అవగహన కలిగి ఉండాలి అని సూచించారు. జూన్ మాసం నుండి పాఠశాలలు,కళాశాలలు ప్రారంభమైనవి కాబట్టి బడి పిల్లలను తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,బడి పిల్లలని సురక్షితంగా బాధ్యతగా పాఠశాలకు తీసుకెళ్లాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,పరిమితికి మించి ఆటో లో పిల్లలను తీసుకెళ్లి ప్రమాదాలకు గురి కాకూడదని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడిపడం వల్ల అధిక సంఖ్యలో ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, మైనర్లు వాహనాలు ఇస్తే తల్లితండ్రుల పైన చర్యలు తప్పవని అన్నారు.వాహన దారులు రోడ్డు భద్రతా, నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు సామాజిక భద్రత, బాధ్యతలను పాటించాలని చెప్పారు. డ్రైవర్లకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించి నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జి ఆర్.ఐ సంతోష్ వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సిన నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చన్నారు. రోడ్డు సంకేతాలు, లేన్ క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ మద్యం తాగి వాహనాలు నడుపుట వల్ల ప్రమాదాల పైన అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు,టు టౌన్ సిఐ పి.యన్.డి ప్రసాద్,ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సంతోష్,యస్.ఐ సైదులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన కారోబార్‌లు

**బాల్కొండ విశాలభారతి:** నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో పాదం బాలయ్య అధ్యక్షతన కరోబార్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ ల సమస్యల పరిష్కారం గురించి చర్చించడం జరిగిందని అన్నారు.గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కారోబార్లు,సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరారు.కనీస వేతనం రూ.21,500 కారోబారులకు,సపాయి సిబ్బందికి రూ.15,500 ఇస్తూ,ప్రభుత్వం పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మృతిచెందిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎంపీడీవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుర్రపు రాజేశ్వర్,కారోబారులు పసుల ముత్తన్న,ఎన్ రాజన్న, మేష రమేష్,ఎనచ శేఖర్,యం శ్రీనాథ్,నర్సయ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సపాయి సిబ్బంది పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**మంత్రి జగదీష్ రెడ్డి**

**హైదరాబాద్ విశాలభారతి:** బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోతాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు.దివంగత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధారావత్ బాబు నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ వాంకుడు వెంకన్న నాయక్ బానోత్ ఫుల్యా నాయక్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ వరద కాలువకు చేరుకున్న కాళేశ్వరం జలాలు

- దేశ రైతాంగానికి సిఎం కేసీఆరే శ్రీరామ రక్ష
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ, విశాలభారతి:** ఎప్పటికైనా తెలంగాణ రైతులతో పాటు దేశ రైతాంగానికి సిఎం కేసీఆరే శ్రీరామ రక్ష అని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.గురువారం కాళేశ్వరం నీళ్లు వరద కాలువ ద్వారా ముప్కాల్ పంప్ హౌజ్ కు (పోచంపాడ్ ప్రాజెక్ట్) రానున్న నేపథ్యంలో కాళేశ్వరం జలాలను ఆహ్వానిస్తూ బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం ఉప్లుర్ వద్ద రైతులతో కలిసి మంత్రి వేముల కాళేశ్వరం జలాలకు పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల కల నెర వెరిన రోజు ఇది అని అన్నారు.కలలో కూడా ఊహించలేదు గోదారమ్మ ఎదురు ఎక్కుతదని,సీఎం కేసిఆర్ కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.నా హయంలో ఎస్సారెస్పీ పునర్జీవం పనులు పూర్తి అవటం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. సీఎం కేసీఆర్ 2001లో ఇచ్చిన మాట నిల బెట్టుకొని రైతుల గుండెల్లో చిరస్మనియ స్థానం సంపాదించారని అన్నారు.300కిలో మీటర్ లు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ఇక వర్షాల తో సంబంధం లేకుండా సంవత్సరం పొడువునా రైతులకు సాగు నీరు అందుతుందని అన్నారు. కాళేశ్వరంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే ప్రతి పక్షాలు బురద జల్లే పరయత్నం చేస్తున్నాయని తెలిపారు.90వేల కోట్లతో పనులు జరిగితే లక్ష కోట్ల అవినీతి జరిగింది అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేస్తే అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.సిఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు తో పాటు యావత్ దేశ రైతులు కొనియాడుతున్నారని అన్నారు. రైతులు ప్రతి పక్షాల అరోపలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన వడ్త్యా దేవేందర్ నాయక్

**దేవరకొండ విశాలభారతి :**దేవరకొండ మండలం చింతబాయి గ్రామ ఉప సర్పంచ్ కొండయ్య కుమారుడు శ్రీయన్స్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకకు దేవరకొండ యంపీపి నల్లగాసు జాను యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ జర్నలిస్టు కరుణాకర్, యువజన నాయకులు ఎనిమల్ల రమేష్ తదితరులు ఉన్నారు.




## కార్మిక వ్యతిరేక నిర్ణయాలను విరమించుకోవాలి

- కార్మికులపై పెరుగుతున్న వేధింపులు, పని భారాన్ని తగ్గించాలి

**సూర్యాపేట విశాలభారతి:** కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న పనిభారాన్ని ,వేధింపులు ఆపాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు సుంకరి శ్రీనివాస్, అంజయ్య, బత్తుల సుధాకర్, లు డిమాండ్ చేశారు. యాజమాన్యం ఏకపక్ష కార్మిక వ్యతిరేక నిర్ణయాలు ఏమాత్రం సముచితం కాదని గత కొన్నిరోజులుగా యాజమాన్యం జనగాం, ఖమ్మం తదితర డ్యూటీలను వరుసగా రెండు రోజులు రెండు డ్యూటీలు అంటే రోజుకు 14 గంటలు డ్యూటీలు చేస్తే 3వ రోజు సెలవు (స్ప్రెషల్ ఆఫ్ ) ఇస్తామని డ్యూటీ చార్ట్ వేసినదని విమర్శించారు.ఇది అత్యంత దుర్మార్గమైన ఆలోచన అని ఈ ప్రతిపాదనను సత్వరమే ఉపసంహరించుకోవాలని కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని డిపో మేనేజర్ కి అందజేశామని.అందరికి ఆమోదయోగ్యాంగా ఉంటే వేస్తామని హామీ ఇచ్చారని, డిపో అధికారులు మాత్రం మరలా నెల రోజుల తర్వాత గుట్టు చప్పుడు కాకుండా అకస్మాత్తుగా శుక్రవారం నుంచి జనగాం రూట్లో అమలు చేస్తామనడం కార్మికులను నమ్మించి గొంతుకోయడమే అని అన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని విరమించుకోవాలని కనీస అవసరాలకు సెలవు మంజూరు చేయకుండా వేధించడం తగదన్నారు.నెలలో 3 సెలవులు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిపో ఖర్చులను తగ్గించుకోవడాని అనేక మార్గాలు ఉన్నాయని కార్మికులను కష్టాల్లోకి నెట్టి మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేసి యాజమాన్యం ఆనంద పడటం ఎంత వరకు శ్రేయస్కరం కాదన్నారు.చనిపోయిన బంధువుల ఫోటోలు పెడితే తప్ప సెలవు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. నల్గొండ డీలక్స్ సర్వీస్ లను స్పెష ఆఫ్ సర్వీస్ లుగా నడపాలని అన్నారు. యాజమాన్యం ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే నేటి నుంచి మెరుపు సమ్మె చేస్తామని ప్రకటించారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు పి,ఎమ్, రావు, సేవ్య, వెల్ఫేర్ సభ్యులు భాను నాయక్,శ్రీనివాస్ రెడ్డి ,ఎర్ర వెంకన్న, తుల్లా రాములు,యాకస్వామి, డిఎస్ రావు, నరేష్, ఎల్లయ్య, పర్శరాములు, దామోదర్, సురేష్,అద్దె బస్సు డ్రైవర్లు శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, మహిళా కార్మికులు ఎల్లమ్మ, యాకమ్మ, సైదమ్మ,మల్లికా, మంజుల, స్వరూప,శ్రీదేవి, కరుణ, బేగం,మంగమ్మ, కౌసల్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చెట్టుకు పుట్టిన రోజు వేడుక చేసిన మంత్రి వేముల

- గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి
- సిఎం కేసిఆర్ వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగింది
- హరితహారం గొప్ప కార్యక్రమం

**బాల్కొండ విశాలభారతి:** చెట్లను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.సరిగ్గా 8 సంవత్సరాల క్రితం (672015) వ తేదీన మొదటి విడత హరిత హారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వేల్పూర్ మండల కేంద్రంలోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి ఆవరణలో నాటిన మొక్క నేడు 8 సంవత్సరాలు పూర్తి చేసుకొని 9వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ప్రజలు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి మంత్రి వేముల కేక్ కట్ చేసి చెట్టుకు పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన హరిత హారం కార్యక్రమం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు.ఇది ఓట్ల కోసం చేసేది కాదని భావి తరాల భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యక్రమం అని వెల్లడించారు.ప్రపంచం మొత్తం అడవుల శాతం తగ్గిపోతుంటే మన తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యల వల్ల 7.7 శాతం అడవులు పెరిగాయి అని తెలిపారు. మొక్కలు సంరక్షించడం నాటడం మన అందరి బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. మొక్కలు నాటడం వలన సకాలంలో వర్షాలు కురుస్తాయని మంత్రి పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ ఆనంతబాబు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



**భద్రాచలం విశాలభారతి :** యటపాక అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు డివిజన్ నాలుగు మండలాలు (చింతూరు కూనవరం వరరామచంద్రపురం యటపాక)ప్రజల సమస్యలు పరిష్కరానికి ఈ నెల అనగా జులై9న కూనవరం మండల పోలీస్ గ్రౌండ్ నందు మధ్యాహ్నం3గంటలకు ప్రజల మధ్యకు వస్తున్న ఎమ్మెల్సీ ఆనంతబాబు(ఉదయభాస్కర్) భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి యటపాక మండల ప్రజలను కోరారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ జగన్అన్న సురక్ష పథకంలో భాగంగా 11రకాలసేవలు యూజర్ చార్జీలు లేకుండా ఉచితంగా కుల ఆదాయ జనన మరణ ఎఫ్ ఎమ్ సి ధ్రువీకరణ పత్రాలు క్రొత్త రేషన్ కార్డ్ అనేక రకాల ధరకాస్తులు చేసుకోవచ్చు అని అన్నారు ఈ సురక్ష పథకం మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ముఖ్యమంత్రి నికొనియాడారు



## గర్రెపల్లిని మండలంగా ప్రకటించాలి

**సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

**సుల్తానాబాద్ విశాలభారతి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతమైన గర్రెపల్లిని మండలముగా ప్రకటించాలని గర్రెపల్లి మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. గర్రెపల్లి సాధన సమితి సభ్యులు కు మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ.. గర్రేపల్లి అనేది పెద్దపల్లి జిల్లాలో ప్రధానమైన ప్రాంతం. ఇక్కడ జనావాసం కూడా చాలా వరకు పెరిగిపోయింది. చుట్ట ప్రక్కల గ్రామాల ప్రజలకు గర్రేపల్లి అనే ప్రాంతాన్ని మండలంగా చూడాలని ఇక్కడి ప్రజల కోరిక. అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో గర్రేపల్లి అనేది ప్రధానమైన గ్రామపంచాయితీ. ఈ ప్రాంతాన్ని వెంటనే మండలంగా మార్చి ఇక్కడి ప్రజల చాలా సంవత్సరాల వాంఛను నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇక్కడి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తాను హామీ ఇచ్చిన పనులు ఏవి కూడా అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తక్షణమే ఈ గర్రెపల్లిని మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఎన్నికల నుండి మద్యం,డబ్బు దూరం చేయాలి

- క్రీడా కప్ పేరుతో గ్రామాలలో ఎన్నికల తాయిలాలకు తెరలేపిసన మంత్రి
- క్రీడల పేరుతో యువకుల డేటా సేకరిస్తూ యువకులను ప్రలోభాలకు గురిచేస్తున్న మంత్రి అనుచరులు
- కుంట్ల ధర్మార్జున్

**సూర్యాపేట విశాలభారతి :**మంత్రి జగదీశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా క్రీడా కప్ పేరుతో గ్రామాలలోహడావుడి చేస్తున్న మంత్రి అనుచరులు యువకులలో క్రీడా స్ఫూర్తి నింపకుండ ఎన్నికల తాయిలాలకు తెరలేపారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి ధర్మార్జున్ విమర్శించారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన తెలంగాణ జనసమితి సూర్యాపేట నియోజక వర్గ సమన్వయ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకుల్లో స్ఫూర్తినీ నింపాలి కానీ స్వార్థ ఎన్నికల రాజకీయాలకు వేదిక కాకూడదని అన్నారు. క్రీడ సామగ్రి పంపిణీ పేరుతో, క్రీడల పేరుతో యువకుల డేటాసేకరిస్తూ ఆటల మాటున ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ క్రీడలు ప్రభుత్వ టోర్నీ కాకపోయినా ప్రభుత్వ ఉద్యోగులనుఉపయోగించుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ధర్మార్జున్ విమర్శించారు.ఏకంగా జిల్లా విద్యాధికారి కలెక్టర్ చెప్పాడంటూ ప్రభుత్వ పిఈటి లందరూ ఈ టోర్నీలలో పాల్గొనాలని సర్క్యులర్ జారీ చేయడమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు ఇప్పటికే దశాబ్ది ఉత్సవాల పేరుతో అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగులను తమ పార్టీ కార్యకర్తల్లా పని చేయించుకున్నారని అధికారం ఎవరికి శాశ్వతం కాదని విలువలు ప్రధానమని ఆయన అన్నారు. ఎన్నికలను ప్రజాస్వామిక వేదికల్ల కాకుండా అధికారం కొరకు వ్యాపారంగా మార్చరని రాజకీయాలు,ఎన్నికల నుండి డబ్బు, మద్యం దూరం చేయాలని కోరుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు సదస్సు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. పట్టణ పార్టీ అధ్యక్షుడు బంధన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమేష్ శంకర్,జిల్లా అధ్యక్షులు మాండ్ర మల్లయ్య యాదవ్,యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్,బొడ్డు శంకర్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్,సుమన్ నాయక్ మన్సూర్ పెన్బాడ్,మండల బాధ్యులు సూర్యనారాయణ ,గోపి,గోవర్ధన్,సైదులు యాకుబ్ రెడ్డి పట్టణ నాయకులు పాండయ్య ,బీసు స్వామి గౌడ్, కృష్ణ మైనార్టీ నాయకులు అత్తర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,భాజపా పార్టీలు రెండు ఒకటే



- టిపిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్

**బాల్కొండ విశాలభారతి:**రాష్ట్రంలో బీఆర్ఎస్, భాజపా పార్టీలు రెండు కూడా ఒకటేనని,వారిది ఫెవికాల్ బంధమని, అందుకు నిదర్శనమే భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని తప్పించడమని టిపిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. గురువారం భీంగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేణుగోపాల్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సన్మానం అనంతరం వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన తర్వాత పార్టీ అభివృద్ధికి అనేక రకాల కృషి చేశాడని గుర్తు చేశారు.ఇది ఓర్వలేని సిఎం కేసిఆర్,అమీత్ షాతో బండి సంజయ్ ని తప్పించి కిషన్ రెడ్డిని పార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని చెప్పారు.దీని ద్వారా తెలంగాణ ప్రజలందరికీ అర్థమైన విషయం ఏమిటంటే బిజెపి,బీఆర్ఎస్ ఒకటే అని తెలిసిపోయిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. విద్యార్థులు పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ యూనివర్సిటీకి పూర్తిస్థాయి విసి,రిజిస్టర్ ఇప్పటికీ కూడా లేకపోవడం విద్యార్థుల దౌర్భాగ్యం అని అన్నారు. యూనివర్సిటీ అవినీతిలో కోరుకపోయిందని, దీన్ని పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని, ఇప్పటికైనా జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డి కలగజేసుకొని యూనివర్సిటీలో అవినీతికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎన్ఎస్ఈ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని, మంత్రిని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోదిరే స్వామి ,పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య,డిసిసి డెలిగేట్ కుంట రమేష్,బాల్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంతరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,డిసిసి యూత్ సెక్రెటరీ వాకా మహేష్, మండల యూత్ అధ్యక్షుడు బద్దం అవినాష్,కిషన్ కేత్ జిల్లా సెక్రెటరీ శివ క్రాంతి,ఎన్ఎస్యుఐ జిల్లా సెక్రెటరీ రెహమాన్,గోపి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- నూనె వెంకట్ స్వామి
- గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**చిట్యాల విశాలభారతి:**గతంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూనె వెంకట స్వామి మాట్లాడుతూ

గత 9 సంవత్సరాలుగా కేసీఆర్ పాలనలో ప్రతి సంవత్సరం 365 రోజుల్లో గ్రామపంచాయతి కార్మికులు 60 రోజులు సమ్మె చేశారు. అంటే సుమారు 400 రోజులు సమ్మె పోరాటమే చేశారు. గత తొమ్మిదేళ్ళుగా వరుసగా పోరాడుతున్నా కేసీఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతి వర్కర్లను మభ్యపెట్టి సమ్మెను విరమింప చేస్తోంది. సమస్యలు పరిష్కారం కాక సమ్మె పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. నెలకు 19వేల రూపాయల జీతం ఇస్తామన్న కేసీఆర్ హామీ అమలయ్యేంత వరకు, సమ్మె డిమాండ్లను అమలు చేసే వరకు గ్రామపంచాయతి కార్మికుల సమ్మెకు ప్రజా పోరాట సమితి మద్దతుగా పోరాటం చేస్తుందని తెలిపారు. వరికల్ గోపాల్, చిట్టిమళ్ళ శ్రవణ్ కుమార్ యోధ, ఉయ్యాల లింగ స్వామి గౌడ్, నాగిళ్ళ యాదయ్య, బెల్లపు అశోక్, రొయ్య అంజయ్య, పబ్బు చంద్రశేఖర్ గౌడ్బ తదితరులు మద్దతు తెలిపారు.




## డబ్బింగ్ పూర్తి చేసుకున్న 'భోళా శంకర్'

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో చేస్తున్న మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ' భోళా శంకర్' టీజర్‌లో తన వింటేజ్ స్టైలిష్ మాస్ అవతార్ లో కనిపించి అందరినీ అలరించారు మెగాస్టార్. ఇటివలే ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా మెగా స్టార్ చిరంజీవి 'భోళా శంకర్' డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియో నుంచి ఫోటోలు అభిమానులతో పంచుకున్నారు. ''సినిమా రూపుదిద్దుకున్న తీరు చాలా ఆనందంగా ఉంది. ఈ ఫైర్ మాస్ ఎంటర్‌టైనర్ ఖచ్చితంగా ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంటుంది! మీ క్యాలెండర్ లను మార్క్ చేసుకోండి! థియేటర్స్ లో కలుద్దాం! భోళాశంకర్ ఆగస్టు 11'' అని ట్వీట్ చేశారు మెగాస్టార్. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్ టైనర్ రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



## 'సలార్ పార్ట్ 1: సీస్ ఫైర్' టీజర్ రిలీజ్ చేసిన హోంబలే ఫిలింస్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతోన్న పాన్ ఇండియా మూవీ 'సలార్ పార్ట్ 1: సీస్ ఫైర్'. మూవీ గురించి ప్రకటన వెలువడిన రోజు నుంచి ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను గురువారం ఉదయం 5 గంటల 12 నిమిషాలకు విడుదల చేస్తామని ప్రకటించటం ద్వారా ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను మరింతగా పెంచారు. అందరూ ఊహించినట్లే దర్శకుడు ప్రశాంత్ నీల్ తన యూనివర్స్ నుంచి థ్రిల్లింగ్ యాక్షన్ టీజర్‌ను విడుదల చేశారు. పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఉన్న టీజర్‌ను చూస్తుంటే ఈ భారీ బడ్జెట్ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో బాక్సాఫీస్ రికార్డులను తిరగ రాస్తుందనిపిస్తుంది. బిగ్గెస్ట్ యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సృష్టించిన ప్రత్యేకమైకమైన ప్రపంచం KGF. ఈ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాను రూపొందించిన నీల్ దానికి కొనసాగింపుగా ఎన్నో సీక్వెల్స్‌ను రూపొందించుకునేలా ప్లాన్ చేసుకున్నారు. భారీ బడ్జెట్, భారీ తారాగణంతో రూపొందిన సలార్ మూవీ టీజర్‌లో ప్రేక్షకులకు కళ్లు చెదిరే టీజర్‌ను అందించింది. సలార్ యూనివర్స్‌లోని పార్ట్ 1కు సంబంధించిన టీజర్ మాత్రమే ఇది. ఇక థియేట్రికల్ ట్రైలర్‌లో ఇంకెన్ని ఆసక్తికరమైన విషయాలుంటాయనేది అందరిలోనూ క్యూరియాసిటీని కలిగిస్తోంది. సలార్.. ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో పాన్ ఇండియా మూవీగా 'సలార్ 1: సీస్ ఫైర్' తెరకెక్కుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాత. ఇదే బ్యానర్‌లో రూపొందిన కె.జి.యఫ్ సినిమాలో సాంకేతిక నిపుణులే సలార్ సినిమాకు కూడా వర్క్ చేస్తున్నారు. ఇండియన్ సినిమా స్క్రీన్‌పై ఇలాంటి సినిమా రాలేదనేంత గొప్పగా రూపొందిస్తున్నారు. రామో జీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా కోసం 14 భారీ సెట్స్ వేసి మ,రీ చిత్రీకరించారు. ప్రభాస్‌తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతీ హాసన్, జగపతిబాబు వంటి భారీ తారాగణంతో ప్రశాంత్ నీల్ అన్ కాంప్రమైజ్‌డ్‌గా సినిమాను రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ 28న తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భ్యాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ రేంజ్‌లో విడుదలవుతుంది.



## రుద్రంగి ప్యాషన్ తో చేశాను

జగపతి బాబు


జగపతిబాబు ముఖ్య పాత్రలో నటించిన "రుద్రంగి" అనే సినిమా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మమత మోహన్ దాస్, విమల రామన్‌లు నటించారు. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈ చిత్రం జులై 7న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించారు. ఆ సంగతులేంటంటే.. జగపతి బాబు మాట్లాడుతూ.. "రుద్రంగి మూవీ ప్యాషన్‌తో చేశాను. డైరెక్టర్ కథ చెప్పిన విధానం.. కాన్ఫిడెంట్ నచ్చింది. మనసులో ఓకే అనుకున్నా. కానీ కొత్త ప్రొడ్యూసర్, కొత్త డైరెక్టర్ చేయగలరా అని అనుకున్నా. చేయలా వద్దా అని అనుకున్నా. ఎందుకంటే బడ్జెట్ ఎక్కువగా ఉన్న మూవీ. నేను అనుకున్నదాని కంటే ఎక్కువ అయింది. గేమ్ ఆఫ్ థ్రోన్స్ రేంజ్‌లో అజయ్ తీశాడు. ఈ సినిమా పోరాటానికి సంబంధించినది కాదు. నాది వైల్డ్ క్యారక్టర్. ఆ రోజుల్లో ఆ దొరలు.. ఆ బానిసలు ఎలా ఉంటారనేది ఉంటుంది. మూడేళ్లు సినిమాలు లేకుండా ఇంట్లో కూర్చున్నప్పుడు లెజెండ్ అవకాశం వచ్చింది. బోయపాటి శ్రీను సాలిడ్ క్యారెక్టర్ ఇచ్చారు. మంచి ఆకలి మీద ఉన్నప్పుడు.. మంచి పాత్ర చేయాలన్నప్పుడు రుద్రంగి వచ్చింది. ఈ సినిమా అందరికీ ఉత్సాహాన్నిచ్చింది. మా అందరికీ ఈ సినిమాలోని ఆత్మ కనెక్ట్ అయింది. అజయ్‌లో చాలా ప్యాషన్ ఉంది. తప్పకుండా పైకి వస్తాడు" అని అన్నారు.



## హౌస్ ఫుల్ 5 పూజా?

గుంటూరు కారం - ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి క్రేజీ సినిమాల నుండి పూజా ఆకస్మికంగా వైదొలిగిందని కథనాలొచ్చాయి. దర్శకనిర్మాత లతో సఖ్యత కుదరలేదు... పారితోషికం సహా చాలా విషయాల్లో పట్టు విడుపు లేకపోవడంతో ఇబ్బంది ఎదురైందని టాక్ వినిపించింది. కారణం ఏదైనా కానీ రెండు క్రేజీ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వైదొలగాల్సి వచ్చింది. ప్రభాస్ తో రాధేశ్యామ్ డిజాస్టరైనప్పటి నుంచి పూజాకి టైమ్ కలిసి రావడం లేదని చెప్పాలి. అంతేకాదు.. ఈ నాలుగైదేళ్ల లో తెలుగు చిత్రసీమ లో ఒక వెలుగు వెలిగిన పూజా కెరీర్ పరంగా ఉన్నట్టుండి జీరోకి పడిపోవడం నెటిజనుల్లో చర్చగా మారింది. ఈ భామ కు కూడా రకుల్ - తాప్సీ వంటి తారల కు ఎదురైన సన్నివేశమే ఎదురైందన్న చర్చా వేడెక్కిస్తోంది. ఏదేమైనా ఆ రెండు అవకాశాలు కోల్పోయినందుకు బుట్టబొమ్మ కలత చెందుతోందా? అంటే అలాంటిదేమీ లేదనేది తాజా వార్తల సారాంశం. పూజా కు బాలీవుడ్ లో బలమైన అండదండలు ఉన్నాయి. అక్కడ సల్మాన్ ఖాన్- అక్షయ్ కుమార్ లాంటి స్టార్లతో తనకు మంచి సత్సంబంధాలున్నాయి. ఆ ఇద్దరి సినిమాల్లో ఇప్పటికే నటించేసింది కూడా. ఇప్పుడు ఖిలాడీ అక్షయ్ కుమార్ మరో అద్భుత అవకాశాన్ని కల్పించారని పూజా కు ఇది సరైన ఆసరా అని టాక్ వినిపిస్తోంది.అక్షయ్ తదుపరి హౌస్ ఫుల్ 5 కోసం సన్నాహకాల్లో ఉన్నారు. ఈ చిత్రం కోసం పూజా పేరును సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఇదే గాక మరో రెండు ఇతర ప్రాజెక్టుల కు పూజా కమిటయ్యేందుకు చర్చలు సాగిస్తోందట. కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి ఆకస్మిక నిష్కృమణం అభిమానులు ఊహించనిది. ఇప్పుడు రకుల్- తాప్సీ- ఇలియానా తరహా లో తాను కూడా హిందీ చిత్రసీమ పైనే ఆధారపడాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో ఇప్పుడున్న పోటీ లో ఇతరులతో పోటీపడుతూ దూసుకుపోవడం అంత సులువేమీ కాదన్నది ఊహించగలిగేదే.

## నేడు ప్రేక్షకుల ముందుకు ఓ సాథియా..



ప్రేమ కథల్లో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ ఓ సాథియా మూవీ రూపంలో డిఫరెంట్ యాంగిల్ లవ్ స్టోరీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు కొత్త దర్శకురాలు దివ్య భావన. తొలి ప్రేమ అనుభవం ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి కనెక్ట్ అయ్యే విధంగా ఆసక్తికర సన్నివేశాలతో ఈ మూవీ రూపొందించారు. తన్వికా-జశ్వికా క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కిన ఈ సినిమాలో ఆర్యన్ గౌరా, మిస్టీ చక్రవర్తి హీరోహీరోయిన్లుగా నటించారు. చందన కట్టా, సుభాష్ కట్టా నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఫైనల్ అవుట్‌పుట్ రెడీ చేసిన మేకర్స్.. రేపు (జులై 7) ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తికి తొలి ప్రేమ అనుభవం అనేది ఉండే ఉంటుంది. ఆ రోజుల్లోని మధుర జ్ఞాపకాలు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అప్పట్లో చేసిన అల్లరి, చిలిపి పనులు.. ఎమోషనల్ మూమెంట్స్ ఎప్పటికీ మదిలో మెదులుతూనే ఉంటాయి. ప్రేమ గుర్తులు అనేవి మరపురాని మధుర స్మృతులు. సరిగ్గా అదే పాయింట్ తీసుకొని ఈ సినిమాను రూపొందించారు డైరెక్టర్ దివ్య భావన. ప్రేమ కథల్లో ఇది ఎంతో వైవిధ్యం చూపించే స్టోరీ కావడంతో చిత్ర సక్సెస్ పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారు మేకర్స్.

## తమన్నా హాటు అనిరుధ్ బీటు.. పర్ఫెక్ట్!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమా ఆగస్టు లో విడుదల కాబోతోంది. బీస్ట్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఈ సినిమా పై హై రేంజ్ లో అయితే అంచనాలు లేవు కానీ రజినీకాంత్ కాస్త కొత్తగా కనిపిస్తూ ఉండడంతో ఓ వర్గం ప్రేక్షకులు అయితే ఈ సినిమా సక్సెస్ అవుతుంది అని నమ్మకంతో ఉన్నారు. ఇక తలైవా బాక్సాఫీస్ వద్ద గట్టి సక్సెస్ చూసి చాలా కాలం అయింది. ఇక ఈ సినిమా తో ఎలాగైనా మంచి సక్సెస్ అందుకోవాలి అని ఎదురు చూస్తున్నాడు. ఇక జైలర్ సినిమా కు సంబంధించిన రెగ్యులర్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి పాజిటివ్ వైబ్రేషన్స్ అయితే క్రియేట్ చేశాయి. ఒక డిఫరెంట్ కథతో రజినీకాంత్ రాబోతున్నట్లు అర్థమవుతుంది. అయితే రీసెంట్ గా ఈ సినిమా లోని 'కావాలా' అనే పాట ను కూడా విడుదల చేశారు. ఇక అనిరుద్ స్వరపరచిన బాణీలు మరోసారి అబ్బుర పరిచాయి. దానికి తోడు పాట లో తమన్నా గ్లామరస్ లుక్స్ కూడా మరో లెవెల్ లో ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా స్టైలిష్ అందాల తో అదిరిపోయే స్టెప్ప లతో ఎంతగానో ఆకట్టుకుంది. . ఏది ఏమైనా కూడా సాంగ్ మాత్రం క్లిక్ అయ్యేలా కనిపిస్తోంది. ఇక ఈ సినిమా ను ఆగస్టు 10వ తేదీన గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ సినిమా లో రజినీకాంత్ నెవ్వర్ బిఫోర్ అనే పాత్ర లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. తప్పకుండా ఆయన కెరీర్ లో ఒక డిఫరెంట్ సినిమా మంచి సక్సెస్ అవుతుందని కూడా చెబుతున్నారు. మరి సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## తెలుగులో నాయకుడుగా వస్తున్న మామన్నన్



కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్నాడు తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ తాజాగా పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తమిళంలో మామన్నన్ చిత్రాన్ని తెరకెక్కించిన విషయం తెలిసిందే. పాపులర్ స్టార్ కమెడియన్ వడివేలు , ఉదయనిధి స్టాలిన్ ప్రధాన పాత్రల్లో నటించారు. తమిళనాడులో ఇటీవలే ప్రేక్షకుల మందుకొచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడిక తెలుగు ప్రేక్షకులను కూడా ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అయింది. ఈ చిత్రం తెలుగులో నాయకుడు పేరుతో విడుదలవుతుంది. ఏసియన్ సినిమాస్, సురేశ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాయి. జులై 14న నాయకుడు చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ.. పోస్టర్‌ను షేర్ చేసింది సురేశ్ ప్రొడక్షన్స్. సినిమాలోని లీడ్ క్యారెక్టర్స్‌తో డిజైన్ చేసిన నయా పోస్టర్ నెట్టింట ట్రెండిరగ్ అవుతోంది. ఈ చిత్రంలో నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఏఆర్ రెహ్మాన్ ఈ చిత్రంలో వడివేలుతో ఓ పాట కూడా పాడిరచాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్‌పై ఎం షెంగబాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మించారు. ఇప్పటికే విడుదలైన మామన్నన్ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. వడివేలు వన్ మ్యాన్ షోలా సినిమా సాగుతుందని ఇప్పటికే వచ్చిన ఫీడ్ బ్యాక్ చెబుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.